ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

13.6.2025 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 15 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana




# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

## టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన విమానం
## విమానంలో ఉన్న 242 మంది దుర్మరణం



### విమాన ప్రమాదంపై మోడీ దిగ్భ్రాంతి

కేంద్రమంత్రి అమిత్ షా, రామ్మోహన్‌లతో ఆరా తక్షణం వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షించాలని ఆదేశం

04



### విమాన దుర్ఘటన మహా విషాదం

ఘటనా స్థలిని పరిశీలించిన రామ్మోహన్, అమిత్ షా దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు కుట్ర కోణం ఉంటే ఎవ్వరినీ వదలం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

04









వీరిలో 169 మంది భారతీయు లు, 53 మంది బ్రిటిష్, 1 కెనడి య న్, 7 మంది పోర్చుగీస్ జాతీయు లు

మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ

మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్ఇండియా విమానం కూలిపోయింది.

ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా

వివరాలు 4వ పేజీలో



### మృత్యుంజయుడిగా బయటపడ్డ విశ్వాస్ కుమార్ రమేష్



## ఆర్థిక భద్రతలో సీఏలదే కీలక పాత్ర

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

దేశ ఆర్థిక ఆరోగ్య భద్రతను చార్టెడ్ అకౌంట్లు సమర్థంగా నిర్వహిస్తు న్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చెప్పారు. జాతీయ స్థాయి సిఏ విద్యార్థుల సదస్సులో భాగంగా ముఖ్యోపన్యాసం ఇచ్చారు.

**హైదరాబాద్,జూన్12 :** హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో భట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. సిఏ అంటే కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, ఇది జాతి నిర్మాణంలో భాగస్వామ్యం అన్నారు. మీ నిజాయితీయే మీ అత్యంత విలువైన ఆస్తి. టెక్నాలజీ,

మిగతా 2 లో

## మోగిన బడిగంటలు

### ముగిసిన వేసవి సెలవులు తెరుచుకున్న స్కూళ్లు



.. వివరాలు 2లో



## పిడుగుపడి ఆరుగురు దుర్మరణం

### ఆదిలాబాద్ జిల్లాలో ఘోరం

గాదిగూడ మండలం పిప్పిరిలో నలుగురు మృతి, 10 మందికి తీవ్ర గాయాలు

బేల మండలంలో వేర్వేరు చోట్ల ఇద్దరు మహిళా రైతులు మృతి

ఉట్నూర్ మండలం కుమ్మరితాండలో ముగ్గురు రైతులకు గాయాలు

పొలం పనుల్లో నిమగ్నమైన రైతులపై విరుచుకుపడ్డ పిడుగులు

02

ఆదిలాబాద్ జిల్లాలో వర్షాలు తీవ్ర విషాదాన్ని నింపాయి. రెండు రోజులుగా కురుస్తున్న ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల కారణంగా వివిధ ప్రాంతాల్లో పిడుగులు పడి ఆరుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారు. మరో 13 మంది గాయపడ్డారు. పొలం పనుల్లో నిమగ్నమైన రైతులు పిడుగుపాటుకు గురికావడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## తెలంగాణలో భారీగా ఐఎఎస్‌ల బదిలీలు



36మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా శ్రీధర్
ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్
హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరి



### భారీ వర్షాలు.. వరదలపై అప్రమత్తంగా ఉండాలి

వరద నిర్వహణకు హైదరాబాద్ తరహాలోనే జిల్లాల్లో ఏర్పాట్లు

03

ప్రకృతి విపత్తుల విభాగం బలోపే తానికి ఉన్నత స్థాయి కమిటీ
వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం
రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## వారసత్వ కట్టడాల సమీపంలో మెట్రోకు బ్రేక్

### హైకోర్టులో పిటిషన్.. నివేదిక ఇవ్వాలని ఆదేశం



.. వివరాలు 2లో

## జిల్లా ఇన్‌చార్జి మంత్రుల్లో మార్పులు

సీతక్కకు నిజామాబాద్ బాధ్యతలు



02

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
2 హైదరాబాద్ శుక్రవారం 13 జూన్ 2025

# పిడుగుపడి ఆరుగురు దుర్మరణం

- ఆదిలాబాద్ జిల్లాలో ఘోరం
- గాదిగూడ మండలం పిప్పిరిలో నలుగురు మృతి, 10 మందికి తీవ్ర గాయాలు
- బేల మండలంలో వేర్వేరు చోట్ల ఇద్దరు మహిళా రైతులు మృతి
- ఉట్నూర్ మండలం కుమ్మరితాండలో ముగ్గురు రైతులకు గాయాలు



**ఆదిలాబాద్, జూన్12:** ఆదిలాబాద్ జిల్లాలో వర్షాలు తీవ్ర విషాదాన్ని నింపాయి. రెండు రోజులుగా కురుస్తున్న ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల కారణంగా వివిధ ప్రాంతాల్లో పిడుగులు పడి ఆరుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారు. మరో 13 మంది గాయపడ్డారు. పొలం పనుల్లో నిమగ్నమైన రైతులు పిడుగుపాటుకు గురికావడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. గాదిగూడ మండలం పిప్పిరి గ్రామంలో మొక్కజొన్న విత్తనాలు వేస్తున్న సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ కూలీలతో కలిసి మొత్తం 14 మంది పొలంలో ఉండగా, ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం మొదలైంది. వర్షం నుంచి తలదాచుకునేందుకు సమీపంలోని ఒక తాత్కాలిక గుడిసెలోకి వారు వెళ్లారు. అదే సమయంలో ఆ గుడిసెపై పిడుగు పడటంతో పెందూర్ మాదర్రావు (45), సంజన (22), మంగం భీంబాయి (40), సిడాం రాంబాయి (45) అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మరో 10 మందిని వెంటనే సమీపంలోని ఝురి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. బేల మండలంలోనూ మరో ప్రమాదం సంభవించింది. మండలంలోని వేర్వేరు గ్రామాల్లో పిడుగుపాటుకు ఇద్దరు మహిళా రైతులు మృతి చెందారు. సాంగిడి గ్రామంలో పొలం పనుల్లో ఉన్న నందిని (30) అనే మహిళపై పిడుగు పడటంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అలాగే, సోన్కాస్‌లో పత్తి విత్తనాలు వేస్తున్న సునీత (35) కూడా పిడుగుపాటుకు గురై ప్రాణాలు విడిచింది. ఉదయం పొలం పనులకు వెళ్లిన వారు విగతజీవులుగా మారడంతో వారి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఉట్నూర్ మండలం కుమ్మరితాండలోనూ పిడుగు భయాందోళనలు సృష్టించింది. వ్యవసాయ పనులు చేస్తున్న ముగ్గురు రైతులు, అటుగా వెళ్తున్న సుమారు 15 మంది బాటసారులు వర్షం రావడంతో సమీపంలోని పశువుల పాకలో తలదాచుకున్నారు. ఆ సమయంలో పాకపై పిడుగు పడటంతో కుమ్మరితాండకు చెందిన ఒకే కుటుంబ సభ్యులైన బోకన్ ధన్‌రాజ్ (27), నిర్మల (36), టోకన్ కృష్ణబాయి (30) గాయపడ్డారు. వారిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తాంసీ



మండలం బండలానాగాపూర్‌లోని రామాలయంపై కూడా పిడుగు పడింది. ఈ ఘటనలో ఆలయ గోపురం పైభాగం స్వల్పంగా ధ్వంసమైంది. అకాల వర్షాలు, పిడుగుపాట్ల ఘటనలతో జిల్లా రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# అహ్మదాబాద్ ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి విచారం



**హైదరాబాద్,జూన్ 12 :** అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## సంతాపం తెలిపిన హరీష్ రావు

అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న విమాన ప్రమాదంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. ఇది ఊహించలేని ఘటన అని, దేశమంతా బాధిత కుటుంబాలకు అండగా నిలబడాల్సిన సమయమని అన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానం కుప్పకూలిపోవడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులకు బలం చేకూరాలని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కేబినేట్‌లో గొల్లకుర్మలకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందే


## ఆలేరు ఎమ్మెల్యే విప్ బీర్ల ఐలయ్య డిమాండ్



**హైదరాబాద్,జూన్ 12 :** తెలంగాణలో గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారని.. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గొల్ల, కుర్మల తరుపున తాను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నానని గుర్తు చేశారు. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదని.. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలని కోరారు. ఈ విషయంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం అని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. గురువారం పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ని కలిసి గొల్ల, కుర్మలకు పార్టీలో, మంత్రి వర్గంలో అవకాశం కల్పించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. గొల్ల, కుర్మలకు మంత్రి వర్గంలో, పార్టీ పదవులలో అవకాశం ఇవ్వాలి. గొల్ల, కుర్మలకు ఒక మంత్రి పదవి, ఒక అడ్వైజర్, ఒక ఎమ్మెల్సీ, ఐదు నామినే-టె-డ్ కార్పొరేషన్లు, ఐదు కమిషన్ సభ్యులు, ఒక వర్కింగ్‌ప్రెసిడెంట్, మూడు వైస్ ప్రెసిడెంట్లు-, ఎనిమిది ప్రధాన కార్యదర్శులు, ఐదు డీసీసీలు ఇవ్వాలి. తెలంగాణలో గొల్ల, కుర్మలు 28 లక్షలు ఉన్నారు. ఇందులో గొల్లలు 6 లక్షలు, కుర్మలు 22 లక్షలు ఉన్నారు. గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారు. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే. గొల్ల, కుర్మల తరపున నేను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నా. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదు. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలి' అని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు. మాకు జనాభా ప్రకారం అవకాశాలు ఇవ్వాలని పీసీసీ అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశాం. సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరుగుతుంది కానీ.. గొల్ల, కుర్మలకు కూడా అవకాశాలు ఇవ్వాలి. మా గొల్ల, కుర్మలకు న్యాయం చేస్తామని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబుకు హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ దేశానికి రోల్ మోడల్ అయింది. విద్యా, రాజకీయ, ఉపాధి అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే' అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

# వారసత్వ కట్టడాల సమీపంలో మెట్రోకు బ్రేక్

## హైకోర్టులో పిటిషన్...నివేదిక ఇవ్వాలని ఆదేశం



**హైదరాబాద్,జూన్ 12 :** నగరంలో మెట్రో రెండోదశ పనుల్లో భాగంగా వారసత్వ కట్టడాలైన చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలో ఎలాంటి పనులు చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వారసత్వ కట్టడాలకు ప్రమాదం ఉందని హైకోర్టులో వ్యాజ్యం దాఖలైంది. దీనిపై విచారించిన ధర్మాసనం తాజా ఉత్తర్వులు జారీచేసింది. ఈ ప్రాంతంలో మెట్రో పనులపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. వారసత్వ కట్టడాల పరిరక్షణపై ఎలాంటి అధ్యయనం లేకుండా వాటి సమీపంలో హైదరాబాద్ మెట్రో రైల్వే ప్రాజెక్ట్ రెండో దశలో భాగంగా కారిడార్-6 పనులు చేపట్టడాన్ని సవాలు చేస్తూ యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్.. హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ సుజయ్-పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. మెట్రో రెండో దశ పనుల కారణంగా వారసత్వ కట్టడాలైన చార్మినార్, ఫలక్‌నుమాతో పాటు- పలు కట్టడాల రక్షణకు ప్రమాదం పొంచి ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. పురాణి హవేలి, దారుల్‌షిఫా మసీద్, మొగల్పూరా టూంబ్ తదితర నిర్మాణాలు న్నాయన్నారు. పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేయడానికి 3 వారాల గడువు ఇవ్వాలని ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ కోరారు. దీనికి అనుమతిస్తూ తదుపరి విచారణ వరకు చార్మినార్, ఫలక్‌నుమాల సమీపంలో మెట్రోకు సంబంధించిన ఎలాంటి పనులను చేపట్టరాదని ఆదేశాలు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది. వారసత్వ కట్టడాలపై పడే ప్రభావంపై అధ్యయనం చేయకుండా పనులు చేపట్టడం చెల్లదన్నారు. వారసత్వ కట్టడాల రక్షణ చట్టంతో పాటు కేంద్ర పురావస్తు శాఖ చట్టం అనుమతులు తీసుకున్నాకే వనులను కొనసాగించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అప్పటివరకు చారిత్రక కట్టడాల సమీపంలో పనులను నిలిపి వేసేలా ఆదేశాలు జారీచేయాలని కోరారు.




# తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

- 36మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్
- ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్
- హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరి

**హైదరాబాద్,జూన్ 12 :** తెలంగాణ ప్రభుత్వం భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేసింది. 36 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించింది. గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఆయనకు అదనపు బాధ్యతలు కట్టబెట్టింది. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్‌ను బదిలీ చేసింది. ఇక ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను నియమించింది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్‌ను బదిలీ చేసింది. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేష్ కుమార్‌ను నియమించింది. ఆయనకు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) చీఫ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరిని నియమించింది. తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఎండీగా జె.శంకరయ్యను నియమించింది. తెలంగాణ భవన్ ముఖ్య కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్ బదిలీ చేసింది. సమాచార కమిషన్ సెక్రటరీగా భారతీ లకపతినాయక్‌ను నియమించింది. హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా స్నేహ శబరీష్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా టి.వినయ్ కృష్ణారెడ్డిని బదిలీ చేసింది. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ స్పెషల్ సెక్రటరీగా రాజీవ్‌గాంధీ హనుమంతును నియమించింది. స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఈ నవీన్ నికోలస్‌ను బదిలీ చేసింది. ఆర్ అండ్ ఆర్ కమిషనర్‌గా కె. శివకుమార్ నాయుడును నియమించింది. ఇక సాధారణ పరిపాలన శాఖ సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మీని బదిలీ చేసింది. జి. సృజనకి మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. వ్యవసాయ, సహకారశాఖ సంయుక్త కార్యదర్శిగా ఎల్. శివశంకర్‌ను నియమించింది.

# ఆర్థిక భద్రతలో సిఏలదే కీలక పాత్ర

మొదటి పేజీ తరువాయి



ఆటోమేషన్ వేగంగా మారుతున్న ఈ యుగంలో నైతికతకు కట్టు-బడి ఉండే అవసరం మరింత పెరిగింది. మీరు చేసే ప్రతి పని నిజాయితీ, సమన్యాయం, బాధ్యతను ప్రతిబింబించాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. భవిష్యత్ తెలంగాణను ప్రపంచ పటంలో నిలపాలనే లక్ష్యంతో, రాష్ట్ర ప్రభుత్వం అనేక మెగాపథకాలపై దృష్టిసారించినట్లు- భట్టి విక్రమార్క తెలిపారు. ముఖ్యంగా, హైదరాబాద్‌ను చార్టెడ్ అకౌంట్లకు ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పార్కుల ద్వారా హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. తెలంగాణ ఈ రోజు దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ- పడుతోంది. రీజినల్ రింగ్ రోడ్, మూసీ రివైటలైజేషన్, ఫ్యూచర్ సిటీ- ప్రాజెక్టుల వంటి యోచనలతో తెలంగాణ అభివృద్ధిలో మైలురాళ్లుగా నిలుస్తోంది,' అని డిప్యూటీ- సీఎం వ్యాఖ్యానించారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు భట్టి విక్రమార్క జ్ఞానాన్ని, నైతికతను రెండు చేతుల్లో పట్టు-కొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చార్టెడ్ అకౌంట్ల కృషి తెలంగాణ రైజింగ్ లో భాగస్వామ్యం కావాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్లేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

# జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రుల్లో మార్పులు

## సీతక్కకు నిజామాబాద్ బాధ్యతలు

**హైదరాబాద్,జూన్ 12 :** తెలంగాణ ప్రభుత్వం జిల్లా ఇన్‌చార్జి మంత్రులను మారుస్తూ నిర్ణయం తీసుకున్నది. కేబినెట్‌లోకి కొత్తగా తీసుకున్న మంత్రులకు సైతం బాధ్యతలు అప్పగించింది. పాత మంత్రులకు కేటాయించిన జిల్లాలను మార్చింది. మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి బాధ్యతలు అప్పగించింది. నల్లగొండకు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఖమ్మం జిల్లాకు వాకిటి శ్రీహరి, ఆదిలాబాద్‌కు జూపల్లి కృష్ణారావు బాధ్యతలు అప్పగించింది. నిజామాబాద్ ఇన్‌చార్జిగా సీతక్క, కరీంనగర్‌కు తుమ్మల నాగేశ్వర రావు, మహబూబ్‌నగర్‌కు దామోదర్ రాజనర్సింహా, రంగారెడ్డి జిల్లాకు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్‌చార్జిగా పొన్నం ప్రభాకర్, వరంగల్ జిల్లా ఇన్‌చార్జిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డికి బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

# మోగిన బడిగంటలు

## ముగిసిన వేసివి సెలవులు

## తెరుచుకున్న స్కూళ్లు

**హైదరాబాద్, జూన్ 12 :** బడి గంటలు మోగాయి. ఎండలు తగ్గకున్నా వాతావరణం మాత్రం చల్లబడింది. జూన్ 12 కావడంతో స్కూళ్లు తెరుచుకున్నాయి. వేసవి సెలవులు ముగియడంతో కొత్త అందాలు సంతరించుకొన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోపాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచి తెరుచుకున్నాయి. చిన్నారుల రాకతో ఏపీ, తెలంగాణల్లోని విద్యాసంస్థల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఏపీ ప్రభుత్వం నేటి నుంచే 'తల్లికి వందనం' నిధులను జమచేయనుంది. తొలిరోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేయనున్నారు. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రంలోని 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు



గురువారం తెరుచు కొన్నాయి. దీంతో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి.. ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. నేపథ్యంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ పటిష్ఠ కార్యాచరణను సిద్ధం చేసింది. నూతన విద్యాసంవత్సరం లో చేపట్టే కార్యక్రమాలతో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ (సైట్)లకు అధికారులు వేర్వేరు ప్రణాళికలను రూపొందించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం 13 జూన్ 2025 హైదరాబాద్




# భారీ వర్షాలు వరదలపై అప్రమత్తంగా ఉండాలి

- వరద నిర్వహణకు హైదరాబాద్ తరహాలోనే జిల్లాల్లో ఏర్పాట్లు
- ప్రకృతి విపత్తుల విభాగం బలోపేతానికి ఉన్నత స్థాయి కమిటీ
- వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం
- నష్టం జరిగాక కాదు, నష్టం జరగక ముందే స్పందించాలి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ :** ఈ ఏడా ది రాష్ట్రంలో సాధారణ కంటే ఎక్కు వ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ( ఐఎండీ) హెచ్చ రికల నేపథ్యంలో గోదావరి కృష్ణా న దీ పరివాహక ప్రాంతాల్లో వీలైనంత వరకు ప్రాణ , ఆస్తి, ఆర్థిక నష్టం జర గకుండా ఇప్పటి నుండే పక డ్బందీ చర్యలు తీసుకొంటూ అప్ర మత్తంగా ఉ ండాలని రాష్ట్ర రెవె న్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి , కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాల్లో వరద నిర్వ హణపై ఆయా జిల్లాల కలెక్టర్లతో గురువారం నాడు సచివాలయం లోని తన ఛాంబర్‌లో మంత్రి పొం గులేటి శ్రీనివాసరెడ్డి ఉ న్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగిన తర్వాత స్పందించేదాని కంటే నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తరహాలోనే రాష్ట్ర స్థా యిలో ప్రధానంగా వరద ప్రభావిత ప్రాంతాలలో చేపట్టవలసిన చర్య లు, విపత్తుల నిర్వహణా విభాగం బలోపేతానికి తీసుకోవాల్సి న చర్య లపై హైడ్రా కమీషనర్ , అగ్నిమాపక డిజీ, విపత్తుల నిర్వహణ కమీషన ర్ , కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్ట ర్ , నీటిపారుదల, ఆర్ & బి, ఆరో గ్య శాఖల కమీషనర్లతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామ ని , ఈ కమిటీ వారం రోజుల్లో ని వేదిక ఇస్తుందని కమిటీ నివేదిక ప్రకారం చర్యలు చేపడతామని తెలిపారు. ఈ ఏడాది వర్షాకాల సీజన్ అనుకున్నదానికంటే 15 రోజుల ముందుగా నే వచ్చిందని, దీనిని దృష్టిలో పెట్టు కొని జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, అన్ని విభాగాలతో సమ న్వయం చేసుకొని ప్రకృతి వైపరీ త్యాల ప్రభావం వీలైనంతవరకు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గోదావరి, కృష్ణా నదీ పరీవాహక ప్రదేశాలలో జూలై, ఆగష్టు, సెప్టెం బర్ నెలల్లో హఠాత్తుగా వచ్చే వర్షా ల వల్ల ఊహించని వరదలు వస్తు న్నాయని, గత అనుభవాలను దృ ష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే పక డ్బందీ చర్యలు తీసుకోవాలని ము ఖ్యంగా పరివాహక ప్రాంతాల్లోని ని వాసితులను గుర్తించి వారిని అక్క డి నుంచి శాశ్వతంగా తరలించి వా రికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసు కోవాలన్నారు. గత ఏడాది గోదావరి పరీవాహక ప్రాంతాల్లో తక్కువ సమ యంలో ఎక్కువ వర్షం పడ డం వల్ల నష్టం ఎక్కువగా జరిగిం దని ఈసారి కూడా అటువంటి పరి స్థితి ఎదురైతే నష్టాన్ని తగ్గించే వి ధంగా ముందస్తుగా ఏర్పాట్లు చేసు కోవాలన్నారు. రెవెన్యూ విపత్తుల నిర్వహణా శాఖ మూసపద్ధతికి స్వస్తి చెప్పి మారు తున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉ పయోగించుకొని అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలన్నా రు . హైదరాబాద్ లోని తెలంగాణ ఇంటిగ్రే టెడ్ కమాండ్ & కంట్రోల్ సెం టర్ కు, నిర్వహణ మరియు ముం దస్తు హెచ్చరికల కోసం అవసరమై న యూజర్ ఐడీలను ఇవ్వాలని , గత అనుభవాలను దృష్టిలో పెట్టు కొని ఆయా జిల్లాల్లో పరిస్థితులను బట్టి వరదల కార్యాచరణ ప్రణాళి కలను ఈనెల 30వ తేదీలోగా త యారు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ల ను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆపద మిత్ర వాలంటీర్స్, NDRF (అగ్నిమాపక మరియు విప త్తు నిర్వహణ శాఖ, మరియు ప్రత్యేక పోలీస్ విభాగంలోని SDRF) సహాయంతో తో సామాజిక అవ గాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు.

వరద నియంత్రణ కట్టలు, చిన్న- మధ్య తరహా కాల్వలు, వర్షపు నీటి డ్రెయిన్‌లు మొదలైన వాటిని పరిశీ లించి మరమ్మత్తులు చేపట్టాలన్నా రు. ప్రతి మండలానికి వరద ప్రతి స్పందన ప్రణాళిక సిద్ధం చేయాలి ఇందులో ఖాళీ చేయుటకు మార్గా లు, రిలీఫ్ క్యాంపుల ప్రదేశాలు, సం ప్రదించవలసిన నెంబర్లు మొదలైన వి ఉ ండాలన్నారు. బోట్లు, లైఫ్ జా కెట్లు, అత్యవసర మరియు పొడి ఆహార కిట్లు ముందే సిద్ధంగా ఉం చాలి. ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ మరియు ఆరోగ్య శాఖల సామా న్యంతో పనిచేయాలని కంట్రోల్ రూ ములు ప్రారంభించాలని అత్యధిక ప్రమాద ప్రాంతాలలో స్థానిక రేస్క్యూ బృందాలను ఏర్పాటు చేసి, వారికి ఖాళీ చేయుట, తక్షణ స్పందన చర్యలపై శిక్షణ ఇవ్వాలన్నారు. అత్యవసర సమయాలలో, వరద భద్రత పై తీసుకోవలసిన జాగ్రత్తల పై ప్రజలతో ప్రత్యక్షంగా సమావేశా లు, పబ్లిక్ అడ్రస్ సిస్టంల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. మొ బైల్ వైద్య బృందాలను, అవసరమై న మందులు, నీటి శుద్ధి మాత్రలు, పారిశుద్ధ్య కిట్లు వంటివి తగిన మొ త్తంలో అందుబాటులో ఉంచాల న్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్ట ల్, రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ కమీషనర్ హరీష్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హై డ్రా కమీషనర్ రంగనాథ్, పంచాయి తీరాజ్ కమీషనర్ సృజన, సిపి డిసి ఎల్ డైరెక్టర్ ముస్రాఫ్ అలీ, వ్యవసా య సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం, ఆది లాబాద్ , భద్రాద్రి కొత్తగూడెం, జోగు లాంబ గద్వాల్, ములుగు, నిర్మల్, వనపర్తి జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నా రు.

# ఢిల్లీని ఠారెత్తిస్తున్న ఎండలు

## 52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వెల్లడి



దేశంలోకి రుతుపవనాలు ప్రవేశించి చాలా రోజులైంది. అలాగే జూన్ మాసం కూడా సగం రోజులైపోతుంది. కానీ ఉష్ణోగ్రతల్లో మాత్రం మార్పు రాలేదు. కొన్ని రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతుంటే.. ఇంకొన్ని రాష్ట్రాల్లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. తీవ్ర వడగాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఢిల్లీలో ప్రస్తుతం 52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో ఢిల్లీ, పంజాబ్‌లో కేంద్ర వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. పగలు ఎండలు ఎక్కువగా ఉంటాయని.. సాయంత్రం మాత్రం ఉపశమనం లభించొచ్చని ఐఎండీ తెలిపింది. అంతేకాకుండా సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని పేర్కొంది. వేడిగాలులతో జాగ్రత్తగా ఉ ండాలని వాతావరణ శాఖ సూచించింది. ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పేర్కొంది. చిన్న పిల్లలు, వృద్ధులు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అత్యవసర పరిస్థితులైతే తప్ప బయటకు వెళ్లొద్దని హెచ్చరించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో ఎండలు మండిపోతుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాలు చురుకుగా ఉన్నాయని ఐఎండీ అంచనా వేసింది. ఈ వారంలో ఆయా రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. జూన్ 20 నాటికి హిమాచల్ ప్రదేశ్‌కు, జూన్ 27 నాటికి పంజాబ్‌కు రుతుపవనాలు చేరుకుంటాయని అంచనా వేసింది. ఇక ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున మధ్యాహ్నం సమయంలో ప్రజలు ఇంటి లోపలే ఉండాలని, కఠినమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, నీరు ఎక్కువగా తాగాలని, తలతిరగడం, అలసట, గుండె కొట్టుకోవడం వంటి వడదెబ్బ లక్షణాల కోసం జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య అధికారులు ప్రజలను కోరారు.

# హైటెక్స్ వేదికగా గద్దర్ అవార్డులు దిల్‌రాజు



**హైదరాబాద్,జూన్ 12 :** హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా ఈ అవార్డుల కార్యక్రమం జరగనుందని నిర్మాత దిల్‌రాజు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించనున్న గద్దర్ పురస్కారాలపై ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు మీడియాకు వెల్లడించారు. అహ్మదాబాద్‌లో చోటు-చేసుకున్న విమాన ప్రమాదం నేపథ్యంలో రాష్ట్ర మంత్రులు హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆ విషాదరకర ఘటనపై మౌనం పాటిస్తూ సంతాపం తెలిపారు. అనంతరం, అవార్డుల వివరాలు వెల్లడించారు 14 ఏళ్ల తర్వాత జరగనున్న అవార్డుల వేడుకను విజయవంతం చేయాల్సిన బాధ్యత ఎఫ్‌డీసీతోపాటు- ఇండస్ట్రీక్రీ ఉంది. ఈ నెల 14న సాయంత్రం 6 గంటలకు వేడుక ప్రారంభమవుతుంది. సమాచారశాఖ ద్వారా ప్రత్యక్ష ప్రసారం కానుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సినీ అభిమానులకు చేరువవ్వాలని కోరుకుంటున్నాం. 2014 నుంచి 2023 వరకు.. బెస్ట్ ఫిల్మ్ (ఏడాదికి మూడు చొప్పు)కు సంబంధించిన హీరో, హీరోయిన్, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌లు అవార్డులు అందుకుంటారు. ఉత్తమ చిత్రాలకుగానూ ఇలా నలుగురికి పురస్కారాలు ఇవ్వనుండడం తొలిసారి. అందరూ హాజరై, విజయవంతం చేయాలని కోరుతున్నా' అని పేర్కొన్నారు.

# చిత్రపరిశ్రమలో మరో విషాదం

## నిర్మాత కె. మహేంద్ర మృతి

**గుంటూరు,జూన్ 12 :** ప్రముఖ దర్శకుడు ఏఎస్ రవి కుమార్ మృతిని మరిచిపోకముందే టాలీవుడ్ ఇండస్ట్రీలో మరో విషాదం చోటుచేసుకుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో సీనియర్ నిర్మాతగా, ఏఏ ఆర్ట్స్ అధినేతగా పేరు గాంచిన కె. మహేంద్ర (79) బుధవారం అర్ధరాత్రి కన్నుమూయడంతో ఇండస్ట్రీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. కె. మహేంద్ర మరణవార్తతో పలువురు సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. కే మహేంద్ర పూర్తి పేరు కావూరి మహేంద్ర కాగా, ఆయన స్వస్థలం గుంటూరు. ఫిబ్రవరి 4, 1946లో జన్మించారు. దర్శకుడు కావాలని అనుకున్నారు. సీనియర్ దర్శకులు కే ప్రత్యగాత్మ, కే హేమాంభరధర రావు దగ్గర దర్శకత్వ శాఖలో పని చేశారు. ప్రొడక్షన్ కంట్రోలర్ కింద పలు చిత్రాలకు ఆయన సేవలు అందించారు. 'ప్రేమించి పెళ్లి చేసుకో (1977) చిత్రం సినిమాతో నిర్మాతగా మారారు. ఆ తర్వాత 'ఏది పుణ్యం? ఏది పాపం?', 'ఆరని మంటలు', 'తోడు దొంగలు', 'బందిపోటు- రుద్రమ్మ', 'ఎదురలేని మొనగాడు', 'ఢాకూరాణి', ప్రచండ భైరవి', 'కనకదుర్గ వ్రత మహాత్మ్యం' తదితర చిత్రాలు మహేంద్ర నిర్మించారు. శ్రీహరిని హీరోగా పరిచయం చేస్తూ 'పోలీస్' చిత్రం నిర్మించిన ఆయన మళ్లీ శ్రీహరితోనే 'దేవా' సినిమాను నిర్మించారు. మహేంద్రకు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన కుమార్తెను మాదాల రవి వివాహం చేసుకున్నారు. కొద్దికాలం క్రితమే మహేంద్ర తనయుడు జీతు మరణించాడు. కాజల్ అగర్వాల్ తెలుగు తెరకు పరిచయమైన నందమూరి కళ్యాణ్ రామ్ - దర్శకుడు తేజల 'లక్ష్మీ కళ్యాణం' నిర్మించింది మహేంద్రనే. యాంగ్రీ స్టార్ రాజశేఖర్ హీరోగా 'అర్జున్', ఊహ నటించిన 'ప్రేమ లేని పుట్టిల్లు', కరోనాకు ముందు పోసాని కృష్ణమురళి నటించిన 'దేశముదుర్లు' సినిమాలు



కూడా మహేంద్ర కూడా ఈయన నిర్మాణంలో రూపొందినవే.. రాజశేఖర్ నటించిన 'అర్జునా' సినిమా ఇంకా విడుదల కాలేదు. అయితే కుమారుడి మరణం మహేంద్రను మానసికంగా కుంగదీసిందని సన్నిహితుల సమాచారం.



# కెసిఆర్, కిషన్ రెడ్డి ఎప్పటికీ ఒక్కటి కాదు

## బిజెపి,రేవంత్ రెడ్డి మాత్రమే ఒక్కటే

## మోడీ ప్రాపకం కోసం రేవంత్ తంటాలు

## ఢిల్లీలో రాహుల్ అపాయింట్‌మెంట్ కోసం పడిగాపులు

## మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,జూన్ 12 :** గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ ఢిల్లీలో గులాం గురి చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తీరు ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చిట్ చాట్ చేశారు. మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్‌మెంట్ కోసం రెండు రోజులు ఢిల్లీలో పడిగాపులు కాసి అపాయింట్‌మెంట్ దొరకని ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడు. కేసీఆర్, కిషన్ రెడ్డి ఒక్కటే అని రేవంత్ రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవం. రేవంత్ రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవం. రేవంత్ రెడ్డి ,బీజేపీ దోస్తాన్ చాలా సార్లు బయట పడింది. లోక్‌సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ ఎంపీలు గెలవడానికి రేవంత్ రెడ్డి సహాయ పడ్డారు. స్వయంగా ఈ మాట బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్‌ను గెలిపించడానికి వేరే ప్రాంతం నుంచి సునీతా మహేందర్ రెడ్డిని నిలబెట్టారు. కిషన్ రెడ్డిని గెలిపించడానికి బీఆర్ఎస్‌లో ఉ న్న దానం నాగేందర్‌ని సికింద్రాబాద్‌లో నిలబెట్టారు. కాంగ్రెస్ నుండి గతంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పలుమార్లు పోటీ- చేసిన అనుభవం ఉన్న జీవన్ రెడ్డికి కాదని ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని వెలిచాల రాజేందర్‌కు కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌పై పోటీకి నిలిపారు. ఇలా నిజామాబాద్‌లో అరవింద్‌పై, మెదక్‌లో రఘునందన్‌పై, ఆదిలాబాద్‌లో నగేశ్‌లపై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బలహీన అభ్యర్థులను నిలబెట్టారు. 8 మంది బీజేపీ ఎంపీలలో 7 మందిని రేవంత్ రెడ్డినే గెలిపించారు. బీజేపీ పార్టీ కూడా రేవంత్ రెడ్డిపై ఈగ వాలనివ్వడం లేదు అని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు. స్వయంగా ప్రధాని మంత్రి మోదీ ఎలక్షన్ ప్రచారంలో తెలంగాణలో ఆర్ ఆర్ ట్యాక్స్ నడుస్తుంది అని మాట్లాడిన ఈడి, సీబీఐ ఎందుకు రావడం లేదు..? ఓటుకు నోటు కేసు ఎటుపోయింది, ఎందుకు జాప్యం జరుగుతోంది..? రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయినప్పుడు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకదు కానీ ప్రధానిని కలవడానికి 15 నిమిషాల్లో అపాయింట్‌మెంట్ ఎలా దొరుకుతుంది..? బండి సంజయ్ బహిరంగంగానే రేవంత్ రెడ్డి పదవి కాపాడుకోవాలని సూచనలు ఇస్తున్నాడు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా బొంద పెట్టడానికి కాంగ్రెస్, బిజెపి కలిసి పని చేయాలి అని బండి సంజయ్ అన్నారు. బీజేపీ కాంగ్రెస్ ఒక్కటే అనే సంకేతం బండి సంజయ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి బీజేపీలో జాయిన్ అయితే స్వాగతిస్తామని ఎంపీ అరవింద్ అంటు-న్నారు. ఇది రేవంత్ రెడ్డి, బీజేపీ దోస్తానకు సంకేతము కాదా..? నేను బీజేపీ స్కూల్‌లో చదువుకున్న అని రేవంత్ రెడ్డి ఢిల్లీలో అన్నారు. హైదరాబాద్‌లో అన్నది మోదీ విన్నాడో లేదో అని మళ్ళీ అవే మాటలు ఢిల్లీలో మాట్లాడిండు. బీజేపీలోకి వెళ్తాను అని సూచన ఇస్తున్నట్టు-న్నాడు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు రేవంత్ రెడ్డిని నమ్మకండి.. కాంగ్రెస్ పార్టీని ఖతం చేసి బీజేపీలోకి పోతారు అని ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తెలంగాణకు ఆత్మ. తెలంగాణ కోసం కేసీఆర్ పోరాడుతున్న సందర్భంలో ఉ ద్యమకారులపైకి తుపాకీ ఎక్కు పెట్టిన రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు. ఏపీకి చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తుంటే నోరు ముసుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ శత్రువు. కేసీఆర్ హయాంలో తలసరి ఆదాయంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 4వ ప్లేస్‌కు, జీడీపీలో 4వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 13వ స్థానానికి దిగజార్చిన నువ్వు తెలంగాణ శత్రువు. తెలంగాణ అప్పుల పాలైందని, తెలంగాణ ముఖ్యమంత్రిగా వెళ్తే దొంగలా చూస్తున్నారని తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు అని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణకి అన్యాయం చేస్తున్నారు. 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకురాలే. ఆంధప్రదేశ్‌లో ఉన్న టీ-డీపీ ఎంపీలు వేల కోట్లు- నిధులు తెచ్చుకున్నారు. నిధుల వరద ఆంధప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుపోతున్నారు. పోలవరం, అమరావతి రాజధాని, విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌కు వేల కోట్లు-, బనకచర్లకు జాతీయ హోదా తెస్తుంటే మన కాంగ్రెస్, బిజెపి ఎంపీలు ఒక్క రూపాయి కూడా తెలంగాణకు తేవట్లేదు. కాబట్టి తెలంగాణకి అసలైన శత్రువులు బీజేపీ కాంగ్రెస్ పార్టీలే..? బీఅరెస్ పార్టీకి, కేసీఆర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం.. బీఆర్ఎస్ ఎంపీలు గెలిచి ఉంటే తెలంగాణకు ఈ గతి పట్టేదా. 45 సార్లు ఢిల్లీకి పోతే 4 సార్లు కూడా రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ దొరకలేదు. తెలంగాణ ముఖ్యమంత్రి బతుకు అలా ఉంది అని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.

# నటి కల్పికపై కేసు నమోదు



**హైదరాబాద్,జూన్ 12 :** ప్రిజం పబ్ లో నానా హంగామా చేసిన నటి కల్పిక పైన పోలీసులు కేసు నమోదు చేశారు. గత నెల 29న, రాత్రి సమయంలో పబ్‌కి వెళ్లిన కల్పిక అక్కడి సిబ్బందిపై అసభ్యంగా ప్రవర్తించింది. అర్ధరాత్రి సమయంలో పబ్బులో తనకు కాంప్లిమెంటరీ కావాలని హంగామా చేయడంతో, అక్కడికి పోలీసులు వచ్చారు. పోలీసుల పైన కూడా కల్పిక దురుసుగా వ్యవహరించారు. అంతేకాకుండా పబ్బులో ప్లేట్లు గ్లాసులుతో పాటు ఫర్నిచర్‌ని కూడా కల్పిక ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో, ప్రిజం పబ్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసును విచారించిన అనంతరం కోర్టు అనుమతి తో పోలీసులు నటి కల్పికపై కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై ఇంకా విచారణ కొనసాగుతోంది. సినీ రంగంలో గుర్తింపు తెచ్చుకున్న కల్పికపై ఇటువంటి ఆరోపణలు రావడంతో సినీ వర్గాల్లో కలకలం రేగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
4 హైదరాబాద్ శుక్రవారం 13 జూన్ 2025

# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

## టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన ఎయిరిండియా విమానం

**విమానంలో ఉన్న 242 మంది దుర్మరణం**

**మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ**

**ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా**



**గాంధీనగర్, జూన్12 :** మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసరప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు- పేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌లైన్ నెంబర్ 1800 5691 444 ఏర్పాటు- చేసినట్లు- తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్ఇండియా వెబ్‌సైట్‌లో కూడా ప్రమాద వివరాలు, అప్‌డేట్లు- ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్‌ను సస్పెండ్ చేశారు.



గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాని

# విమాన ప్రమాదంపై మోడీ దిగ్భ్రాంతి

### కేంద్రమంత్రి అమిత్ షా, రామ్మోహన్‌లతో ఆరా

### తక్షణం వెళ్లి సహాయక చర్చలు పర్యవేక్షించాలని ఆదేశం



**న్యూఢిల్లీ, జూన్ 12 :** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలింది. ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ప్రమాదంపై ఆరా తీశారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు. విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపిన ప్రమాదం

### భర్తను కలవాలనుకున్న నవవధువు మృత్యువాత

**అహ్మదాబాద్,జూన్ 12 :** అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఎంతో మంది కలల్ని చిదిమేసింది. నిండు నూరేళ్లు భర్తతో జీవితం పంచుకోవాలని ఆశ పడిన ఓ నవ వధువు ఈ ప్రమాదంలో చనిపోయి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. లండన్‌లో ఉన్న తన భర్తను తొలిసారి కలిసేందుకు వెళ్లిన ఆమె జాడ తెలియక తన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. రాజస్థాన్‌కు చెందిన ఖుష్బూకు ఇటీవల వివాహమైంది. ఆమె భర్త లండన్‌లో ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు. అతడు అక్కడికి వెళ్లాక తొలిసారి భర్తను కలిసేందుకు ఈ నవ వధువు బయలుదేరింది. ఈ క్రమంలోనే విమాన ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆమె మరణించి ఉండే అవకాశం ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఆమె జాడ తెలియక కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. బ్రిటన్ జాతీయులు ఇద్దరు ఇటీవల గుజరాత్ పర్యటనకు వచ్చారు. ఇక్కడ ఎన్నో జ్ఞాపకాలను వెంట తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. మరి కాసేపట్లో లండన్‌కు విమానం బయలుదేరే సమయంలో ఇన్‌స్టాగ్రామ్‌లో ఎమోషన్ పోస్టు పెట్టారు. భారత్ పర్యటన ఎంతో బాగుంది. ఇక్కడ ఉన్నంత కాలం ఎన్నో సరదా క్షణాలు గడిపాం. మరికొన్ని గంటల్లో ఈ దేశాన్ని విడిచి వెళ్లడం బాధగా ఉంది. ఇక్కడ ఇదే మనకు చివరి రాత్రి. గుడ్‌బై ఇండియా అంటూ పోస్టు పెట్టారు. ప్రమాదం తర్వాత వీరి పోస్టు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'మన దేశంపై ఎంతో ఇష్టం పెంచుకున్నారు. ఈ ప్రమాదం జరగడం ఎంతో బాధేస్తోంది' అంటూ నెటిజన్లు కామెంట్లు చేశారు. అహ్మదాబాద్‌లో చోటు- చేసుకున్న ఘోర విమాన ప్రమాదం పెను విషాదం నింపింది. 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్న ఈ విమానం ప్రమాదానికి గురి కావడంపై ప్రపంచ దేశాధినేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# ఎంతో ప్రయాణ చరిత్ర డ్రీమ్‌లైనర్ సొంతం

### సుదూర ప్రయాణాలకు వెళ్లిన అనుభవం

**అహ్మదాబాద్ :** అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమానం కుప్పకూలింది. టేకాఫ్ అయిన నిమిషాల్లోనే ప్రమాదం జరిగింది. ప్రమాదం సమయంలో విమానంలో 242 మంది ఉన్నారు. విమానం కూలిన వెంటనే మంటల్లో చిక్కుకుంది. ప్రమాదానికి సంబంధించిన విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే, ఇప్పుడు డ్రీమ్ లైనర్ విమానం ప్రత్యేకతల గురించి చర్చ నడుస్తోంది. ఇదిలా ఉంటే, బోయింగ్ డ్రీమ్ లైనర్ విమానాన్ని 2011లో ప్రవేశ పెట్టింది. బోయింగ్ సుదూర ప్రాంతాలకు ప్రయాణించే పాత విమానాల స్థానంలో బోయింగ్ డ్రీమ్ లైనర్‌ని తీసుకువచ్చింది. ఇది పెద్ద ఎలక్ట్రానిక్ డిమ్మబుల్ విండోలు, మెరుగైన ఏరోడైనమిక్స్ కోసం రేక్డ్ వింగ్‌టిప్స్ వంటి ఫీచర్లను కలిగి ఉంది. విమానంలో ఫ్రేమ్‌లో సగం కార్బన్ ఫైబర్‌రీన్ఫోర్స్డ్ పాలిమర్ నిర్మాణాన్ని కలిగి ఉంది. దీంతో బరువు తక్కువగా ఉండటంతో పాటు-, ఇంధన వినియోగం తక్కువగా ఉంటుంది. అందుకే అంతర్జాతీయంగా పలు విమానయాన సంస్థలు ఇంధన వినియోగం కోసం ఈ డ్రీమ్ లైనర్‌లను తమ ఫ్లీట్‌లో చేర్చుకుంటున్నాయి. విమానంలో మొత్తం 300 మంది ప్రయాణికులు కూర్చునే సామర్థం ఉంది. డ్రీమ్ లైనర్ ఒకేసారి 13,530 కి.మీ ప్రయాణించగలదు. అందుకునే దీనిని సుదూర ప్రాంతాల ప్రయాణాలకు వినియోగిస్తుంటారు. ఇంధన సామర్థ్యానికి ప్రసిద్ధి చెందిన రెండు ఇంజన్లను కలిగి ఉంటుంది. ఎయిర్ ఇండియా కాకుండా అమెరికన్ ఎయిర్‌లైన్స్, బ్రిటిష్ ఎయిర్‌వేస్, జపాన్ ఎయిర్‌లైన్స్, ఖతార్ ఎయిర్‌వేస్, యునైటెడ్ ఎయిర్‌లైన్స్ వంటి ప్రధాన అంతర్జాతీయ క్యారియర్‌లు ఈ విమానాన్ని కలిగి ఉన్నాయి. విమానయాన చరిత్రలో ఏ ఇతర వైడ్ బాడీ జెట్ కూడా ఈ ఘనత సాధించలేదు. దీని డిజైన్, ఇంధన సామర్థం విమానయాన సంస్థలకు లాభాలు తెచ్చిపెట్టింది. తేలి-కై-న దీని నిర్మాణం కారణంగా, ఇది పాత విమానాల కన్నా 25 శాతం తక్కువ ఇంధనాన్ని ఉపయోగించుకుంటుంది. డ్రీమ్ లైనర్ ఫ్యామిలీలో 2000 కంటే ఎక్కువ ఆర్డర్స్ వస్తే, దీనిలో 26 శాతం 787-8 వేరియంట్ విమానాలు ఉన్నాయి.జనవరి 2023 నాటికి 386 యూనిట్లు- డెలివరీ చేయబడ్డాయి.

# విమాన దుర్ఘటన మహా విషాదం

## ఘటనా స్థలిని పరిశీలించిన రామ్మోహన్, అమిత్ షా

**దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు.. కుట్ర కోణం ఉంటే ఎవ్వరినీ వదలం**

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**



**అహ్మదాబాద్ :** అహ్మదాబాద్ విమాన ప్రమాదం ఘటన మహావిషాదమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మృతుల్లో చిన్నారులు సైతం ఉన్నారన్నారు. ఈ విమాన ప్రమాద ఘటన తెలిసిన వెంటనే గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అహ్మదాబాద్ చేరుకున్నారు. అనంతరం విమాన ప్రమాద ఘనట చోటు- చేసుకున్న ప్రదేశానికి ఆయన చేరుకుని.. ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. విమాన ప్రమాద ఘటన తీరును ఉన్నతాధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసమే తాను అహ్మదాబాద్ వచ్చినట్లు- తెలిపారు. ఈ విమాన ప్రమాద ఘటన దురదృష్టకరమని ఆయన అభివర్ణించారు. అన్ని విభాగాల సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో నిష్పాక్షికమైన సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. విమాన ప్రమాదం ఎందుకు జరిగిందో దర్యాప్తు చేస్తామన్నారు. విమాన ప్రమాద బాధ్యులను ఉపేక్షించమని కేంద్రం మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అయితే మృతుల సంఖ్యలను కనుగోనవలసి ఉందిని ఉందన్నారు. ఈ విమాన ప్రమాదంలో మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారని తెలిసి చాలా బాధగా ఉందని తెలిపారు. ఈ విమానంలో ఇతర దేశాలకు చెందిన జాతీయులు సైతం ఉన్నారని చెప్పారు. ఈ విషాదకరమైన, భయంకరమైన సంఘటనతో తాను పూర్తిగా షాక్ అయ్యానన్నారు. తాను ఇప్పటికీ షాక్‌లోనే ఉన్నానని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ తనకు ఫోన్ చేసి సంఘటన స్థలంలో ఉండమని కోరారని వివరించారు. ఈ సమయంలో, నేను ప్రయాణీకులు, వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించగలనన్నారు. అనేక సంస్థలు సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నాయని గుర్తు చేశారు. బాధితులకు అన్ని రకాల సహాయం అందిస్తున్నామన్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. అన్ని కోణాల్లో లోతైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తాం. అధికారులతో సమావేశం అనంతరం మరిన్ని వివరాలు అందిస్తాం. విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉన్నారు. ఈ ప్రమాదానికి బాధ్యులను ఉపేక్షించం అన్నారు. మరోవైపు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అహ్మదాబాద్ చేరుకున్నారు. ఆయన సైతం సంఘటన స్థలానికి వచ్చారు. ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. సహాయక చర్యలపై ఆరా తీశారు.

# విమాన ప్రమాద ఘటనలో ఒకేఒక్కడు

### మృత్యుంజయుడిగా బయటపడ్డ విశ్వాస్ కుమార్ రమేష్



**అహ్మదాబాద్ :** అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ఒకే ఒక్కడు బతికాడు. అతను మృత్యుంజయుడిగా నిలిచాడు. విశ్వాస్ కుమార్ రమేష్ లండన్ వెళుతున్న ప్రయాణికుల్లో బతికి బయటపడ్డాడు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం కొన్ని సెకెన్లలోనే కూలిపోయిన సంగతి తెలిసిందే. మొత్తం 242 మంది ప్రయాణికులతో వెళ్తున్న విమానం ఒక్కసారిగా కూలిపోయి మంటల్లో చిక్కుకుంది. భారీ ప్రాణనష్టం సంభవించింది. ఈ విమానంలో ప్రయాణిస్తున్న అందరూ ప్రాణాలు కోల్పోయారని వార్తలు వచ్చాయి. అయితే ఒక్క వ్యక్తి అంత పెద్ద దుర్ఘటన నుంచి ప్రాణాలతో బయటపడ్డాడు. అంత పెద్ద ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఆ వ్యక్తి పేరు విశ్వాస్ కుమార్ రమేష్. భారత సంతతికి చెందిన ఇతడికి బ్రిటన్ పౌరసత్వం ఉంది. భారత్‌లో ఉంటున్న తన కుటుంబ సభ్యులను కలిసేందుకు అతడు ఇటీవల ఇక్కడి వచ్చాడు. తిరిగి లండన్ వెళ్లేందుకు ఎయిరిండియా విమానం ఎక్కాడు. అతడు తన సోదరుడితో కలిసి ప్రయాణిస్తున్నాడు. ఆ సోదరుడి ఆచూకీ మాత్రం ఇప్పటివరకు లభ్యం కాలేదు. విశ్వాస్ ఎయిరిండియా విమానంలో సీట్ నెంబర్ 11ఆలో కూర్చుని ప్రయాణిస్తున్నాడు.హాస్పిటల్‌లో చికిత్స అనంతరం స్పృహలోకి వచ్చిన విశ్వాస్ ప్రమాదం తర్వాత తన పరిస్థితిని వివరించాడు. నాకు స్పృహ వచ్చే సరికి నా చుట్టూ మృతదేహాలున్నాయి. నాకు చాలా భయం వేసింది. నేను పైకి లేచి పరిగెత్తాను. ఎక్కడ చూసినా విమానం శిథిలాలే కనబడ్డాయి. నన్ను ఎవరో పైకి పట్టుకుని ఆంబులెన్స్ ఎక్కించి హాస్పిటల్‌కు తీసుకొచ్చారని తేరుకున్న తరవాత వివరించాడు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం 13 జూన్ 2025 హైదరాబాద్


# యూపిఐ పేమెంట్లపై పన్ను బాదుడు

**దుమారం చెలరేగడంతో**
**వెనక్కి తగ్గిన కేంద్రం**
**భాగస్వామ్య పక్షాల ప్రభావం**
**లేకుండా మోడీ నిర్ణయాలు**




**న్యూఢిల్లీ,జూన్12 :** మోడీ గత పదేళ్ల ప్రభుత్వానికి, ఎన్‌డిఎ పక్షాలతో మద్దతుతో నడుస్తున్న ఏడాది పాలనకు పెద్దగా తేడా కనిపించడం లేదు. తనదోవన తాను నడుస్తున్నారు. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదు. జూన్ 9 నాటికి ఎన్‌డిఎ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుంది. మద్దతు ఇస్తున్న ప్రధాన పార్టీల్లో టిడిపి,జెడియూ లు తమ స్వలాభం కోసం పనిచేసు కుంటున్నారు. నితీశ్ కేవలం బీహార్ వ్యవహారాలకే పరిమితం అయ్యారు. వచ్చే ఎన్నికల్లో గులవడం కోసం కేంద్రం నుంచి పనులు చేయించుకునే పనిలో పడ్డారు. అలాగే చంద్రబాబు కూడా ఎపిని పునరుద్ధరించుకునే పనిలో అనేకానేక పథకాలు, నిధుల విడుదల కోసం పనిచేసుకుంటున్నారు. పోలవరం, అమరావతి, బనకచర్ల వంటి ప్రాజెక్టులను పట్టాలకెక్కించుకునే పనిలో ఉన్నారు. ఈ ఇద్దరికీ ఉమ్మడిగా దేశం గురించి ఆలోచించి మోడీని డైరెక్ట్ చేసేంతగా దృష్టి పెట్టడం లేదు. యూపిఎ పేమెంట్లపై ట్యాక్స్ విధించాలన్న దుమారం చెలరేగింది. దీనిని కేంద్రం ఖండించినా ఎక్కడో నిప్పులేనిదే పొగరాదు. దీనిపై తాత్కాలికంగా నిర్ణయం వాయిదా వేసి ఉంటారు. ఇలాంటి వాటిపైనా డబ్బులు గుంజాలనే ఆలోచనలో మోడీ ఉన్నారు. ఇప్పటివరకు యూపీఐ మీద ఎలాంటి ఛార్జీలను విధించడం లేదు. అయితే త్వరలోనే ఈ లావాదేవీలపై కూడా ఛార్జ్‌లను వసూలు చేయాలని కేంద్రం భావిస్తున్నట్టు- వార్తలు వచ్చాయి. ఆ వార్తలను తాజాగా ఆర్థిక శాఖ ఖండించింది. డిజిటల్ లావాదేవీలను నిర్వహించడం వల్ల ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీంతో వీరికి సహకరించేందుకు మర్చెంట్ డిస్కౌంట్ రేట్‌లను వసూలు చేయాలని కేంద్రం ఆలోచిస్తోందని వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తలు కేవలం ఊహాజనితాలని, ఛార్జీలు వసూలు చేసే ఆలోచన లేదని ఆర్థిక శాఖ తెలిపింది. యూపీఐ ద్వారా 3000 రూపాయల పైచిలుకు చెల్లింపులు జరిగితే ఎండీఆర్ ఛార్జీలను వసూలు చేస్తారని జాతీయ మీడియా పేర్కొంది. నిజానికి 2020 నుంచి జీరో ఎండీఆర్ పాలసీ అమల్లో ఉంది. ఇలాంటి వాటిపై ప్రజ్లో ఆందోళన వస్తున్నా టిడిపి లాంటి పార్టీ కూడా పట్టించుకోవడం లేదు. ఎన్‌డిఎకు మద్దుతగా ఉన్నామన్న విషయం మరచిపోయారేమో. తెలుగుదేశం, జనతాదళ్ యునైటెడ్ పొత్తుతో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మోడీ ఇలాంటి నిర్ణయాలపై భాగస్వామ్య పక్షాలతో చర్చించడం లేదు. చంద్రబాబు, నితీశ్ కుమార్‌లు కూడా వీటిని అడగడం లేదు. తెలుగుదేశం, జెడి(యు) పార్టీలకు ఎన్‌డిఎ ప్రభుత్వంలో అత్యున్నత భాగస్వామ్యం పొందే అవకాశం లభించింది. ఈ అవకాశం అన్నిప్రాంతీయ పార్టీలకు లభించలేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు తలెత్తడంతో ప్రస్తుతం బిజూ జనతాదళ్, బహుజన సమాజ్, జననాయక్ జనతా,టిఆర్ఎస్, అన్నాడిఎంకె ఈ ఐదు ప్రాంతీయ పార్టీల ఉనికి దెబ్బతింది. ఇవి తిరిగి కోలుకుంటాయన్న నమ్మకం కూడా కలగడం లేదు. ఈ పార్టీలన్నీ పార్లమెంట్‌లో తమ గొంతు వినిపించే అవకాశాన్ని కోల్పోయాయి. ఈ పార్టీలన్నీ ఒకప్పుడు ముఖ్యమంత్రులను,ఒకానొక సందర్భంలో పార్లమెంట్ కు విశేష సంఖ్యలో ఎంపిలను పంపించినవేనని గుర్తించాలి. 1997లో బిజూ జనతాదళ్ ఆవిర్భవించింది. అప్పటి నుంచి ఎలాంటి ఎదురీత లేని పార్టీ ఇప్పుడు పార్లమెంట్‌లో తన ప్రాతినిధ్యం అన్నది లేకుండా పోయింది. మొట్టమొదటిసారి 2009 తరువాత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ మెజార్టీ సాధించుకోలేకపోయింది. గత 24 ఏళ్లుగా తిరుగులేని ముఖ్యమంత్రిగా నెగ్గుకుంటూ వచ్చిన నవీన్ పట్నాయక్ ఇప్పుడు పక్కకు తప్పుకోవలసి వచ్చింది. ప్రాంతీయ పార్టీల్లో ఒకప్పుడు మిగతా పార్టీలన్నిటినీ తుడిచిపెట్టేసిన బిజూ జనతాదళ్ పార్టీ ఇప్పుడు ఈ ఏడాది ఒక్క సీటు కూడా సాధించలేని స్థితికి దిగజారిపోయింది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీది కూడా ఇదే పరిస్థితి. ఒకప్పుడు దళితుల గొంతుగా గుర్తింపు పొందిన బిఎస్పీ ఉత్తరప్రదేశ్‌లో తన పట్టును కోల్పోయే పరిస్థితి దాపురించింది. హర్యానాలో ఉత్తర ఎగువ నియోజక వర్గంలో జననాయక్ జనతా పార్టీ కూడా రాష్ట్రంలోని తనకున్న పది స్థానాలను కోల్పోయింది. ఇంకా దక్షిణాదిలో తమిళనాడుకు చెందిన ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఎఐఎడిఎంకె)ను అగ్రనటుడు, ఎంజిఆర్ స్థాపించగా, తరువాత నటి జయలలిత సారథ్యం వహించారు. ఆమె ఉన్నంతకాలం పార్టీ బాగా నడిచింది. ఆటుపోట్లను ఎదుర్కొంది.. కానీ ఇప్పుడా పార్టీకి మనుగడ లేనట్టుగానే భావించాలి. ఇక తెలంగాణలోనూ దశాబ్దం పాటు పాలించిన కెసిఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓటమి చెందారు. ఆరు నెలల వ్యవధిలో వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో 17 ఎంపి సీట్లలో ఒక్కటి కూడా గెలవలేదు. ప్రజల్లో పునాది వేసుకుంటే తప్ప నిలబడవని గుర్తించాలి. టిడిపి అలాకాకుండా ప్రజలతో నిరంతరాయంగా పెనవేసుకుని ముందుకు సాగేలా చేసుకోవడం వల్లనే నిలబడ

గలిగింది. తన ప్రజాస్వామ్య మూలాలను ఎక్కడా వదులుకోకపోవడం వల్లనే ఇది సాధ్యం అయ్యింది. అందువల్ల కేంద్రంలో కీలకంగా ఉన్నందున, ప్రజావ్యతిరేక నిర్ణయాలను అంతర్గతంగా చర్చించాలి. జిఎస్టీ వంటి బాదుళ్లపైనా చర్చించాలి. అలాగే యూపిఎ పేమెంట్లపైనా చర్చించాలి. అప్పుడే చంద్రబాబుకు విలువ పెరుగుతుంది. భాగస్వామ్య పక్షాలు పట్టుబిగిస్తేనే ప్రజాస్వామ్య వ్యతిరేక నిర్ణయాలపై మోడీ వెనకడుగు వేస్తారు.

# వరద ముప్పు ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ పర్యటన

- **శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల సందర్శన**
- **ఉప్పరపల్లిలో వరద ముప్పును 12 గంటల్లో పరిష్కారం**



**నేటి సాక్షి, హైదరాబాద్:** నగరంలో వరద ముప్పు ఉన్న పలు ప్రాంతాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వేకువ జామున కురిసిన భారీ వర్షాలకు వరద ముంచెత్తిన డోయన్స్ కాలనీ, లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతాలను పరిశీలించారు. ఎగువ నుంచి వచ్చిన వరద సాఫీగా గోపి చెరువుకు చేరే మార్గం లేక శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయం రోడ్డు, కాలనీని ముంచిన వరద. వర్షం నీరు, గోపి చెరువు నుంచి వచ్చిన వరదతో లింగంపల్లి అండర్ పాస్ లో నీరు నిలిచిందని స్థానికులు వివరించారు. గోపి చెరువు, చాకలి చెరువులో నీటిమట్టం తగ్గించి వరద కట్టడి చేయవచ్చని సూచన చేశారు. అంతకు ముందు వరద ముప్పు ఉన్న కొండపూర్లోని కాసోరోస్ అపార్ట్మెంట్ పరిసరాలను తనిఖీ చేసారు. వరద, మురుగు కాలువలను పూర్తి స్థాయిలో పునరుద్ధరించాలని హామీ అధికారులకు సూచించారు. అనంతరం బాచుపల్లిలో పలు వరద కాలువలను పరిశీలించారు. ఎస్ఎన్డీపీ చేపట్టిన కాలువల నిర్మాణ పనులు వేగంగా జరగాలని అధికారులను ఆదేశించారు. అప్పటివరకు చెన్నం చెరువు నుంచి వచ్చే వరద రామచంద్రాపురం కాలనీలో నిలవకుండా దిగువన ఉన్న బాచుపల్లి చెరువులోకి చేరేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## 12 గంటల్లో వరద ముప్పునకు పరిష్కారం

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల మేరకు నగరంలోని రాజేంద్రనగర్ మండలంలోని ఉప్పరపల్లి, శాస్త్రిపురం, పల్లె చెరువు ప్రాంతాలను బుధవారం సందర్శించారు. ఉప్పరపల్లి లోని అశోక్ విహార్ కాలనీలో మురుగు, వరద కాలువలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రాంతాలను సందర్శించారు. ఎగువ నుంచి వచ్చే వరదలతో దాదాపు 5 అపార్ట్మెంట్ల నివాసితులు 400ల కుటుంబాలు ఏడేళ్లుగా అవస్థలు పడుతున్నామని కమిషనర్ ముందు వాపోయారు. 150 మీటర్ల దూరంలో మూసినదిని కలిపే ప్రధాన కాలువ ఉందని దానికి అనుసంధానంగా కాలువ ఏర్పాటు చేస్తే మా కాలనీ వరద, మురుగు ముప్పు తప్పుతుందని స్థానికులు పేర్కొన్నారు. మున్సిపాలిటీ నిధులు మంజూరయినా అక్కడి భూ యజమానులు పనులకు అనుమతించడం లేదని వాపోయారు. అపార్టుమెంటులో మురుగు నీరు నిలిచి పోతోందని కమిషనర్ కు చూపించారు. కాలువను తవ్వి సమస్యను పరిష్కరిస్తామని కమిషనర్ హామీ యిచ్చారు. ఈ హామీ మేరకు గురువారం కాలువలను తవ్వించి సమస్యను పరిష్కరించారు. ఇక స్థానికులు సంబరాలు మిన్నంటాయి. హైడ్రా కమిషనర్ బుధవారం సాయంత్రం వచ్చారు గురువారం ఉదయం కాలువలు తవ్వించారు. 7 ఏళ్ల సమస్యకువ12 గంటల్లో పరిష్కారం చూపారంటూ స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

## పల్లె చెరువు ఔట్లెట్ పరిశీలన.

మైలర్దేవుపల్లి లోని పల్లె చెరువు ఔట్లెట్ ను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. గతంలో ఈ చెరువు కట్ట తెగి రోడ్డు మీద వరద ఉధృతికి వాహనాలు కొట్టుకుపోయి పలువురు మృతి చెందిన విషయాన్ని స్థానికులు కమిషనర్ కు వివరించారు. ఔట్‌లెట్‌ను విస్తరించాలని కోరారు. ఆ దగ్గరలోని శాస్త్రి పురంలో ఎకరన్నర పార్కు కబ్జాను కమిషనర్ పరిశీలించారు. ఈ పార్కుకు సంబంధించిన వివరాలు తీసుకొని.. ఆక్రమణ దారులతో మాట్లాడాలని అధికారులను ఆదేశించారు. పిల్లలు ఆడుకునే స్థలాన్ని తమదని చెప్పి కబ్జా చేశారని స్థానిక మహిళ కమిషనర్ ముందు వాపోయారు. పార్కును పునరుద్ధరించాలని కోరారు. పరిశీలించి లే ఔట్ ప్రకారం పార్కును కాపాడుతామని కమిషనర్ హామీ ఇవ్వడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.




# పార్టీల్లో ప్రజాస్వామ్యం బలపడాలి!

తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుంచి ఏనాడూ ఏకపక్షంగా వ్యవహరించలేదు. కుటుంబం అదుపులో పార్టీ ఉన్నా ఉమ్మడి నిర్ణయాలు, ప్రజాస్వామ్య విధానాలతో ముందుకు సాగుతోంది. గతేడాది కూటమిగా జనసేన, బిజెపితో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరవాత కూడా తెలుగుదేశం పార్టీ ఏనాడూ ప్రజాస్వామిక గీతను దాటలేదు. లోకేవ్‌ను తన వారసుడిగా పార్టీలో ఎదిగేలా చేస్తున్నా..టిడిపి ఎప్పుడూ ప్రజల పక్షంగానే సాగుతోంది. పవన్ కళ్యాణ్ జనసేన, బిజెపిల కలయికతో ఇప్పుడు ఎపిలో కూటమి ఓ మంచి పాలన అందించగలుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ మాత్రం ఇంకా అధిష్టానం అడుగులకు మడుగులు ఒత్తుతూ సాగుతోంది. కాంగ్రెస్ తన విధానాలు మార్చుకోవడం లేదు. పార్టీ సోనియా కుటుంబం కబంధ హస్తాల్లో ఉండడం వల్ల ప్రతి నిర్ణయానికి స్వేచ్ఛగా వ్యవహరించే అవకాశం లేదు. అందుకే సిఎం రేవంత్ రెడ్డి ప్రతి చిన్ని విషయానికి ఢిల్లీకి పరుగెత్తాల్సి వస్తోంది. మంత్రివర్గ విస్తరణ ఏడాదిన్నర దాటిన తరవాత చేపట్టినా, శాఖల కేటాయింపు కూడా మళ్లీ అధిష్టానం నిర్ణయంతో వారి కనుసన్నల్లోనే సాగాయి. బిఆర్ఎస్‌లో కూడా కెసిఆర్, కెటిఆర్ నిర్ణయాలే ఫైనల్. వారికీ కాంగ్రెస్‌కు పెద్దగా తేడా ఉండదు. కానీ తెలుగుదేశంలో పొలిట్ బ్యూరో,కార్యవర్గం తదితర ఏర్పాట్లు ఉన్నాయి. భారతదేశం పునాదులే ప్రజాస్వామి క వ్యవస్థపై ఉన్నాయి. రాజకీయ పార్టీలు కూడా ఇదే విధానం అవలంబించి, ప్రజల్లో ఉన్నంతకాలం మనగలుగుతాయి. అలాకాకుండా ఏకపక్ష, నిరంకుశ, కుటుంబ పాలనకు కట్టుబడితే అవి కాలక్రమంలో అంతర్థానం అవుతాయి. తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీ రామారావు ఓ ఉదాత్త ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ఉన్నంత కాలం పార్టీని అదే ఆశయంతో నడిపించారు. పార్టీ ఏర్పాటుతో బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ ప్రవేశం దక్కింది. ఎందరికో టిడిపి రాజకీయ ఆశ్రయం ఇచ్చింది. రాజకీయాల్లో ఒకప్పుడు పెత్తందారులే ఉండేవారు. ఎన్టీఆర్ వచ్చాక పరిస్థితి మారింది. బడుగు,బలహీన వర్గాలు ఎందరో రాజకీయాంగా ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా మార్పులు తీసుకుని రావడంలో టిడిపి కీలక భూమిక పోషించింది.ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా ప్రజల్లో నిరంతరంగా నిలిచి వారితో కలసి నడిచిన పార్టీగా ఇప్పటికీ టిడిపి ప్రధాన భూమిక పోషిస్తోంది. ప్రధానంగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజకీయ వేదికగా నిలిచింది. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నింపింది. చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు అందుకున్నాక కూడా పార్టీని నిరంతరం ప్రజల్లో ఉండేలా చేయడంలో విజయం సాధించారు. ఆ మేరకు కృతకృత్యులు అయ్యారు. ఇది ప్రజల పార్టీ అని నిరూపించడం వెనక ఆయన శ్రమ ఉంది. అలాగే ఏనాడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోలేదు. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు అధికారంలో ఉన్నా..లేకున్నా ప్రజల్లో నిలవడానికి కూడా కారణం అదే. అంకితభావం కలిగిన కార్యకర్తలు తోడుగా ఉన్నారు. పార్టీలోకి ఎందరో వచ్చినా.. ఎందరో వెళ్లినా, అధికారంలో ఉన్నా, అధికారంలో లేకున్నా పార్టీ మాత్రం ప్రజాస్వామ్య విలువలు చెక్కుచెదరలేదు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు దక్షతకు ఇది నిదర్శనం. దేశంలో ఎన్నో పార్టీలు వచ్చాయి. పోయాయి. ఎందరో తెరమరుగు అయ్యారు. ఎన్నో పార్టీలు ప్రజల నుంచి దూరం అయ్యాయి. అయితే టిడిపి మాత్రం తన ఉనికిని చాటుతూ ప్రజల్లో నిరంతరంగా ఉండేలా ఎప్పటి కప్పుడు తన ప్రణాళికలు మార్చుకుంటూ ముందుకు సాగడంలో నాయకత్వం చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. తేడాది మరోమారు టిడిపి అధికారంలోకి వచ్చింది. జగన్ ఐదేళ్ల పాటు ఎంతగా వేధంచినా, రాష్ట్రాన్ని పక్కదాని పట్టించి అభివృద్ధిని పక్కన పడేసినా టిడిప తన పోరాటాన్ని వీడలేదు. కాలనుగణంగా ఎన్‌డిఎతో కలసి పోరాడింది. అంతిమంగా ఎపి అభివృద్ధి లక్ష్యంగా ఇప్పుడు అడుగులు వేస్తున్నారు. చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో, ఓ 15 ఏళ్లు విపక్షంలో ఉన్నా.. పార్టీని ఎక్కడా పట్టు సడలకుండా కాపాడుకోగలిగారు. కొందరు నేతలు పార్టీని విడిచి వెళ్లినా పట్టించుకోలేదు. గత ఐదేళ్లలో జగన్ చంద్రబాబునే టార్గెట్ చేసి,టిడిపిని అణచివేయాలని చూశారు. కేసులతో నేతలను జైల్లో వేయించారు. అలాగే అనేక రకాలుగా విధ్వంస పాలన చేసారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను పట్టించుకోలేదు. ఇదంతా విపక్షాల దుష్ప్రచారంగా ప్రచారం చేశారు. అయినా టిడిపి ఎక్కడా చెక్కుచెదరలేదు. తన పట్టును వీడలేదు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేసింది. ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రాంతీయ పార్టీల్లో గట్టిగా నిలబడ గలిగిన పార్టీల్లో తెలుగుదేశం ముందుంటుంది. కానీ తెలంగాణలో బిఆర్ఎస్ నిత్యం సంక్షోభాలతో సాగుతోంది. కేవలం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే నేతలు వెన్నంటి ఉన్నారు. కెసిఆర్ నిరంకుశ విధానాలు ఆ పార్టీని దెబ్బతీసాయి. ఈ విధానాలపై ఇప్పటికీ ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు. జగన్ లాగే అప్పులు చేసి, రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ప్రజలు ఆదరించి అక్కున చేర్చు కుంటే కేసిఆర్ వారికే పంగనామాలు పెట్టి, పాలనలో దొరలపోకడలను చొప్పించి, నిరంకుశ విధానాలను అనుసరించారు. ప్రజలు ఇలాంటి పార్టీ మనకొద్దని ఎన్నికల్లో ఓడించారు. కానీ అధికారం చేపట్టిన కాంగ్రెస్ కూడా తన విధానాలు మార్చుకోకుండా ఏడాదిన్నరలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగ్గటుకుంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్న బిజెపిలో మోడీ నిరంకుశ విధానాలతో పార్టీని దిగజార్చారు. ఎన్‌డిఎ పక్షాలతో ఇప్పుడు ఆ పార్టీ నిలబడ్డా.. అవే విధానాలను మోడీ కొనసాగిస్తే..బిజెపిని కూడా ప్రజలు దూరం చేసుకుంటారని. మోడీ ద్వయం అనుసరించిన నిరంకుశ విధానాల కారణంగా గతేడాది ఎన్నికల్లో గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదంతో ప్రజలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మోడీకి కూడా చెక్ పెట్టేంత పని చేసారు. ఇదో హెచ్చరికగా మోడీ గుర్తించాలి. తాము కోరుకున్న 400 సీట్ల లక్ష్యం సాధించడం లో వెనుక బడడమే గాక, విపక్షాల నుంచి గట్టి పోటీని ఎదుర్కోవలసి వచ్చింది. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని ఏ పార్టీ అయినా మట్టి కరవక మానదు. తాత్కాలిక ఉద్రేకాలతో ప్రజలు ఎల్లకాలం దీవించరు. దేశం కావచ్చు, రాష్ట్రం కావచ్చు ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగాలి.



# విలేకరుల జోలికివస్తే ఎంతటోడినైనా వదిలేది లేదు!

- 'వార్త విలేకరి' ఆత్మహత్యాయత్నంపై తీవ్ర నిరసన
- దాష్టీకానికి పాల్పడ్డ కారకులపై చర్యలు తీసుకోవాలి
- సీఐకి వినతిపత్రం ఇచ్చిన 'కోరుట్ల-మా ప్రెస్ క్లబ్'

**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** ఒక భూ తగాదా విషయంలో చౌలమద్ది 'గుడేటికాపు' కుల సంఘపెద్దలు పన్నిన కుట్రకు బలైన 'వార్త' విలేకరి వనతడుపుల నాగేశ్వర వరప్రసాద్ కు కోరుట్ల 'మా ప్రెస్ క్లబ్' సంఘీభావం తెలిపింది. రూ. 1,17,00,000 లక్షలు ఇచ్చినంక మరో కిస్తు కట్టే సమయంలో ఇతనికి అమ్మిన భూమిని ఇతరులకు అధిక ధరలకు అమ్మేసుకున్నారు. ఈ విషయంలో నా డబ్బులు నాకు ఇవ్వండి.. లేదా అంత మేర ల్యాండ్ అయినా ఇవ్వాలని కుల పెద్దలను అడిగితే.. నీదిక్కున్న చోట చెప్పుకో.. మా వెంట్రుక కూడా పీకలేవు.. అని నోటికొచ్చిన పచ్చిబూతులు మాట్లాడడంతో మనస్తాపం చెంది.. కుట్ర పన్నిన వారింటి ముందే పురుగుల మందు తాగి బుధవారం ఉదయం ఆత్మహత్యాయత్నం చేశాడు. దీంతో ఆయన్ని అపస్మారక స్థితిలో జగిత్యాల ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో..'నువ్వు విలేఖరైతే ఏంటీ.? కోన్ కిస్కాగాడివైతే మాకేంటని బెదిరించిన కుల పెద్దలపై 'మా ప్రెస్ క్లబ్' అధ్యక్షుడు చిలువేరి లక్ష్మీరాజం నేతృత్వంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. విలేకరి ఆత్మహత్యాయత్నంకు కారకులైన వారిని వెంటనే శిక్షించి బాధితుడు విలేకరి నాగేశ్వర్ కు న్యాయం చేయాలని కోరుట్ల అంబేద్కర్ చౌక్ వద్ద ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌సురేష్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిలువేరి లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శి పెడిమల్ల రాజు, ఉపాధ్యక్షులు ముక్రం బేగ్ హుస్సేన్, రఫీ, గట్ల శ్రీనివాస్, జమీల్, సాదిక్, సుజాయిత్, శ్రీనివాస్, సాంబారి మహేష్, తుమ్మల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సునీల్ కుటుంబానికి టీడబ్ల్యూజేఏ అండ



**నేటి సాక్షి, ములుగు:** ములుగు జిల్లా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్(టీడబ్ల్యూజేఏ) గౌరవ అధ్యక్షుడు భూక్య సునీల్ ఇటీవల హఠాత్ మరణం చెందగా, బాధిత కుటుంబానికి ఆ అసోసియేషన్‌అండగా నిలిచింది. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన జర్నలిస్టులు సునీల్ కుటుంబానికి రూ. 30 వేలు అందించారు. ఈ సందర్భంగా బానోత్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పని చేస్తున్న ట్రైబల్ జర్నలిస్టులకు అందరికీ టీడబ్ల్యూజేఏ అండగా ఉంటుందని, ఆపద సమయంలో మేమున్నామనే భరోసా బాధిత కుటుంబానికి కల్పించడం మంచి ఉద్దేశమన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బాలాజీ నాయక్, రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ నాయక్, ములుగు జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నేతావత్ సుధాకర్, హనుమకొండ అధ్యక్షుడు హుస్సేన్ నాయక్, జిల్లా కార్యదర్శి ముకులోతు శరత్, హనుమకొండ కోశాధికారి సిద్దు నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పోరిక జిల్లా నాయకులు లావుడియా రాజు నాయక్, అజ్మీర వెంకట్, సునీల్, పోరిక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


## తార్నాకలో బడిబాట ప్రారంభం

**నేటి సాక్షి, హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డితో కలిసి తార్నాక డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం బడిబాట 2025 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న టెక్స్ట్ బుక్స్, యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం చేపడుతున్న పథకాలను వివరించారు. ఈ అవకాశాలను పిల్లలు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ బాలు నాయక్, టీచర్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బతకలేక.. చావు 'లేఖ'!

## కథలాపూర్ 'వార్త' విలేకరి సూసైడ్ లెటర్

- చౌలమద్ది 'గుడేటికాపు' కుల సంఘపెద్దలే నా చావుకు కారణం
- జిల్లా కలెక్టర్.. ఎస్పీలు దయుంచి నా కుటుంబాన్ని ఆదుకోండి
- నా చావుకు కారణమైన 'కులపెద్దల' నుంచి రూ.కోటికి పైగా రావాల్సిన సొమ్ము ఇప్పించండంటూ 'లేఖ'
- నా చావు 'కులసంఘాలకు-గుణపాఠం' కావాలని ఆకాంక్ష



### గౌరవనీయులైన జగిత్యాల జిల్లా కలెక్టర్.. జిల్లా ఎస్పీ గార్లకు..

అయ్యా.!




నాపేరు 'వనతడుపుల నాగేశ్వర వరప్రసాద్'.. తండ్రి: దుబ్బయ్య.. అను నేను.కోరుట్ల పట్టణ నివాసుడను. నేను మెట్ పల్లి మండలం 'చౌలమద్ది' గ్రామంలోని 'గుడేటికాపు(రెడ్డి'లు) కులానికి' చెందిన వారి నుంచి 42 ఎకరాల భూమిని కొనుగోలు చేశాను. దానికి గాను..తొలుత రూ. 20 లక్షల నగదును.. రెండవ కిస్తు కింద రూ. 40.లక్షలను చెల్లించాను. అలా కొనుగోలు చేసిన స్థలాన్ని చదును చేయడానికి మరో రూ. 40.లక్షలు ఖర్చు చేసినాను.మరియు పెద్ద మనుషులకు రూ. 12 లక్షలు ఇచ్చినాను. కానీ.. అస్థలాన్ని నాకు ఇవ్వకుండా వేరే వాళ్లకు అమ్ముకుని ఆ డబ్బులను సంఘ సభ్యులందరూ పంచుకున్నారు. నేను ఆ స్థలానికి మొత్తం ఒక కోటి 12 లక్షల రూపాయలను వెచ్చించాను. వాటికి ఇప్పటివరకు ఒక కోటి రూపాయలు వడ్డీ కట్టాను. ఇక నా వల్ల కావడంలేదు. ఇప్పటికీ నేను 25 సంవత్సరాల నుండి 'వార్త' దినపత్రికలో పని చేస్తున్నాను.. నిజాయితీగా. పరువుతో బతికాను. కానీ, అప్పుల వాళ్లు ఇంటిపైకి వచ్చి నానా అల్లరి చేస్తూ పరువు తీస్తున్నారు. నా కుటుంబం మొత్తం రోడ్డుపైకి వచ్చింది. ఇంట్లో రూపాయి లేదు. కుటుంబాన్ని నడపలేక పోవడం కూడా నా ఆత్మహత్యకు ఒక కారణం. మెట్ పల్లి మండలం చౌలమద్ది గ్రామ 'రెడ్డి కుల సంఘం' దానికి సంబంధించిన పెద్దలు గడ్డం మహేష్ రెడ్డి..బద్దం రాజేశ్వర్ రెడ్డి..రాంరెడ్డి..తీగల లింగారెడ్డి..గొల్ల కుల సంఘం భవనం ఎదురుగా ఉన్న రాజేశ్వర్ రెడ్డి..రేగుంట రాజు (డిష్ రాజు) మరికొంత మంది కుల పెద్దలు నా చావుకు ప్రధాన కారణం. అయ్యా.! జిల్లా కలెక్టర్ గారికి.. ఎస్పీ గారికి నా నమస్కారం సార్..! నాకు బతుకు మీద విరక్తి కలిగింది. దయచేసి నా మరణానంతరం ఆ డబ్బు నాకు కుటుంబానికి ఇప్పించి నా కుటుంబాన్ని ఆదుకుంటారని ఆశిస్తున్నాను. ఇలాంటి సంఘాలకు నా మరణం ఒక గుణపాఠం కావాలి సార్.! నా చావుకు మాత్రం చౌలమద్ది రెడ్డి కుల సంఘపెద్దలు.. వారిపై చర్యలు తీసుకుని. నా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుకుంటున్నాను..

ఇట్లు
నాగేశ్వర వరప్రసాద్
'వార్త' విలేకరి, కథలాపూర్

– నేటి సాక్షి, కోరుట్ల
(రాధారపు నర్సయ్య)

# 'బంగారు' బతుకు కరిగిపాయె!



- బంగారం ధరలు పెరుగుతూ పోతుండడంతో ఉపాధి గల్లంతు
- జీవనోపాధి కోల్పోవడంతో యువకుడి బలవన్మరణం
- భవిష్యత్‌పై భయంతో 'తేజాబ్' తాగి సూసైడ్
- క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయంతో అనాథలైన 'భార్యపిల్లలు'

**నేటి సాక్షి, మిర్చి కాంపౌండ్ :** అగ్రరాజ్యాల మధ్య ఆధిపత్యపోరు.. దిగువ తరగతి సామాన్యుల బతుకులపై 'చావుదెబ్బ' పడుతోంది. సరిగ్గా ఇదీ కారణమని తెలీకుండానే రోజురోజుకూ 'బంగారం' ధరలు ఆకాశాన్ని తాకుతూ ఉండడంతో అన్ని తరగతుల వారు 'బంగారు ఆభరణాలు' కొనేందుకు ఏమాత్రం ధైర్యం చేయడం లేదు. దీంతో 'స్వర్ణకారులకు' కోలుకోలేని దెబ్బ పడింది. వీరినే నమ్ముకుని రికార్డుల్లోనే గుర్తింపు పొందని 'జలగర్ సంఘం' కుల వృత్తిదారులకు 'చావుదెబ్బ' పడింది. ఫలితంగా వారికి ఉపాధి గల్లంతై రోజూ వారి బతుకులకు మెతుకులు కరువైన విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ఎంతో భవిష్యత్తు ఉన్న పాతికేళ్ల యువకుడు.. భవిష్యత్ మీద భయం పెంచుకుని 'అర్ధంతరంగా' క్షణికావేశంలో 'ఊపిరి' తీసుకున్నాడు. దీంతో అభం-శుభం తెలీని 'భార్యా-పిల్లలు' ఇప్పుడు అనాథలై రోడ్డున పడ్డారు. కంటతడి పెట్టిస్తున్న ఈ కథనం 'నేటి సాక్షి' పాఠకుల కోసం..

### కుటుంబానికి కూడు పెట్టలేక..

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 'మిర్చి కాంపౌండ్'కు చెందిన 'వడ్మల్ శెట్టి సాయి(26) కుటుంబం తమిళనాడు నుంచి ఉపాధి వెతుక్కుంటూ నిజామాబాద్ కు వలసొచ్చారు. ఇక్కడే బంగారం దుకాణాల ముందు 'బంగారం చూర' కోసం అన్వేషిస్తూ.. ఆ మట్టిలో దొరికిన బంగారాన్ని అమ్ముకుని బతుకుతుంటారు. కాగా, తన తండ్రి వారసత్వంగా 'జలగర్' కులవృత్తి అందుబాటులో ఉన్నప్పటికీ రోజురోజుకు బంగారం ధరలు పెరుగుతుండడంతో నగలు చేయించుకునే వారు కరువయ్యారు. ఫలితంగా వీరూ ఉపాధి కోల్పోయారు. ఈ క్రమంలోనే సాయికి పెళ్లై.. ఒక 5 ఏండ్ల కూతురు భార్గవి (అమ్ములు) 4 ఏండ్ల కుమారుడు రితిక్ (గణా) పుట్టడంతో ఉపాధి కోసం అన్వేషణ మొదలైంది. పిల్లలను తండ్రి వద్ద వదిలేసి భర్త డ్రెస్సెస్ లో.. భార్య హాస్పిటల్ లో నర్సుగా పనికి కుదిరారు. కానీ, ఎక్కడో నిరాశ.. భరోసా లేని బతుకుపై భయం పట్టుకుంది. ఎదుగుతున్న పిల్లల చదువులు.. కెరీర్.. అవసరాలు ఎలాన్న బెంగ అతన్ని 'ఆత్మహత్య'కే పురిగొల్పినట్టైంది. తరచూ కుటుంబంలో గొడవలు.. అపార్థాలు.. మనస్పర్థలు.. వెరసి బలవన్మరణానికి ప్రేరణైంది.

### యాసిడ్ తాగి.. దోస్తులందరినీ కలిసి

తాను ఇక బతకనేమోని.. ముందే గ్రహించి.. తల్లిదండ్రితో మాట్లాడి.. బయటకెళ్లి 'బంగారం కరిగించే-తేజాబ్' కొనుక్కుని.. ఎక్కడో తాగేశాడు. తాగిన తర్వాత తానిక చనిపోతాని అర్థమై.. రెండు గంటలపాటు ఊరంతా తిరిగి.. పాత.. కొత్త దోస్తులందరినీ కలిసి.. మాట్లాడి తన కుటుంబం జాగ్రత్తగా చూసుకోమని.. చిన్నమ్మ కొడుకులైన తమ్ముళ్లను జాగ్రత్తలు చెప్పి ఇంటికొచ్చి పడిపోయి ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఆదరాబాదరాగా హాస్పిటల్ తీసుకెళ్లినప్పటికీ.. అప్పటికే అంతా ఐపోయిందని వైద్యులు చేతులెత్తేశారు. యాసిడ్ వల్ల ప్రేవులు.. రంధ్రాలు పడి ఉంటాయని పేర్కొన్నారు.



### తండ్రి మార్చురీలో.. తల్లి ఫిట్స్ తో గిలగిలా..

క్షణికావేశంలో 'ఊపిరి'తీసుకున్న తండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో 'పోస్టుమార్టం' గదిలో ఉంటే.. భర్త మరణాన్ని జీర్ణించుకోలేకపోయిన తల్లి రాధ ఒక్కసారిగా రక్తం చల్లబడి పోయి 'ఫిట్స్' వచ్చేసి గిలగిలా కొట్టుకుంది. అప్పటికే బంధుమిత్రులందరి రోదనలు కంటతడిపెట్టిస్తోంటే.. ఇవేవీ తెలియని ఆ ఇద్దరు 'పసిపిల్లలు' మా ఇంటికి ఇంతమంది ఎందుకొచ్చారు? అంటూ అందరి వద్దకూ వెళ్లి నవ్వుతూ పలకరించుకుంటూ తిరిగిన వైనం గుండెల్ని పిండేసింది.

### మీకు దండం బెడతా.. ఎవరైనా నా భర్తను లేవమని చెప్పండి

మీకు దండంబెడతా.. నా భర్తను లేవమని చెప్పండి.. ఇవాళ 'స్కూళ్లు చాలూ.. అమ్ముల్ని బడికి పంపాలి.. గణాని అంగన్‌వాడీకి పంపాలి.. ప్లీజ్.! అంకుల్.. లేపుతవా.? లేపవూ అంటూ రాధ గుండెలవిసేలా ఏడ్చిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. ఇక అక్కలు.. కుటుంబ సభ్యుల రోదనలు వాళ్ల బంధాన్ని.. చిన్నప్పటి నుంచి భద్రంగా జ్ఞాపకాలను తడిమిచూపినట్టైంది.

### తలకొరివి పెట్టిన 'తాతా-మనవళ్లు'

కాటికి కాళ్లు చాపుకున్న తల్లిదండ్రులకు కొడుకులు తలకొరివి పెట్టాలన్నది ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం. కానీ, ఇక్కడ పాతికేళ్లకే నూరేళ్లూ నిండి'పోయిన' సాయికి 'తాతా-మనవళ్లు' కలిసి తలకొరివి పెట్టడంతో గుండె బరువెక్కినట్టైంది.

### క్షణికావేశం.. ఇప్పుడా కుటుంబానికేది ఆధారం

70 ఏళ్ల వయసులో.. అర్ధంతరంగా వదిలేసి పోయిన సాయి.. నీ భార్య రాధ(22).. ఐదేళ్ల లోపు నీ పిల్లలిద్దరి బాధ్యత సంగతేంటన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మిగిలి'పోయింది! ఇలాగే ఎందరో సమాజంలో క్షణికావేశంలో నిర్ణయం తీసుకుని 'ఊపిరి' వదిలేసిన కుటుంబాల భవిష్యత్తేంటన్నది సమాధానం దొరకని ప్రశ్నగానే మిగిలి'పోయింది'!

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం 13 జూన్ 2025 హైదరాబాద్






# కుర్రాళ్లకు ఇదే సరైన సమయం

## సత్తా చాటేందుకు ఇదే సరైన అవకాశంగా భావించాలి

## యువ ఆటగాళ్లకు గంభీర్ కీలక సూచన

తమను తాము నిరూపించుకునేందుకు కుర్రాళ్లకు ఇదే సరైన సమయం అని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అన్నాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్ నేపథ్యంలో టీమిండియా యువ ఆటగాళ్లను ఉద్దేశించి గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ వంటి సీనియర్ ఆటగాళ్లు లేరని, వారి గైర్హాజరీలో సత్తా చాటేందుకు ఇదే సరైన అవకాశంగా భావించాలని కుర్రాళ్లకు సూచించాడు.ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించగా.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఐపీఎల్ 2025 సీజన్ సందర్భంగా వీడ్కోలు పలికారు. దాంతో శుభ్‌మన్ గిల్‌ను టీమిండియా నయా టెస్ట్ సారథిగా నియమించగా.. రిషభ్ పంత్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. జూన్ 20 నుంచి లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ కోసం ఇప్పటికే ఇంగ్లండ్‌కు చేరుకున్న టీమిండియా ముమ్మరంగా సాధన చేస్తోంది. ప్రాక్టీస్ సెషన్ సందర్భంగా కుర్రాళ్లను ఉద్దేశించి గంభీర్ చేసిన వ్యాఖ్యలను బీసీసీఐ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది.'ప్రస్తుతం మనం ఉన్న స్థితిని రెండు విధాలుగా చూడొచ్చు. ఒకటి మనం ముగ్గురు అత్యంత అనుభవం కలిగిన ఆటగాళ్లు రోహిత్, విరాట్, అశ్విన్ లేకుండా బరిలోకి దిగుతున్నాం. రెండోది దేశం కోసం ప్రత్యేకంగా ఏదైనా చేయడానికి మనకు ఉన్న అద్భుతమైన అవకాశంగా చూడటం. ఈ జట్టులో గెలవాలనే కోరిక, అభిరుచి, ప్రత్యేకంగా ఏదైనా చేయాలనే నిబద్ధత ఉందని నేను అనుకుంటున్నాను. మనం త్యాగాలు చేస్తే.. మనం కంఫర్ట్ జోన్ల నుంచి బయటకు వస్తే.. మనం పోరాడటం ప్రారంభిస్తే.. ప్రతీ సెషన్, ప్రతీ గంట, ప్రతీ బంతిని మనం చిరస్మరణీయంగా మలుచుకోగలం. ఆ ప్రయత్నాన్ని ఈ రోజు నుంచే ప్రారంభించండి. దేశం కోసం ఆడటం కంటే పెద్ద గౌరవం మరొకటి లేదు. అందుకోసం ప్రతీ ట్రైనింగ్ సెషన్‌ను ఉపయోగించుకుందాం. దానికి అనుగుణంగా శిక్షణ పొందుదాం. బౌలర్లు అయినా.. బ్యాటర్లు అయినా.. ఒత్తిడిలో ఎలా ఆడబోతున్నామో ఇక్కడే తెలుసుకోవడానికి ప్రయత్నిద్దాం. ప్రతీ బంతిని ఒక ఉద్దేశంతో ఆడుదాం.'అని గంభీర్ కుర్రాళ్లను ఉద్దేశించి వ్యాఖ్యానించాడు.

# ఆసక్తికరంగా డబ్ల్యూటీసీ ఫైనల్

## 212 పరుగులకు ఆసీస్ ఆలౌట్.. రాణించిన వెబ్ స్టర్, స్మిత్

ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. బుధవారం ఇంగ్లాండ్‌లోని క్రికెట్ మక్కా లార్డ్స్ మైదానంలో ప్రారంభమైన ఈ మ్యాచ్ లో పేసర్లు సత్తా చాటారు. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆసీస్.. కేవలం 56.4 ఓవర్లలో 212 పరుగులకు ఆలౌటైంది. ఆల్ రౌండర్ బ్యూ వెబ్‌స్టర్ స్టన్నింగ్ ఫిఫ్టీ (92 బంతుల్లో 72, 11 ఫోర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. కగిసో రబాడా ఈ మైదానంలో రెండోసారి ఐదు వికెట్ల ప్రదర్శన (5/51) తో ఆకట్టుకున్నాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌతాఫ్రికా తొలి రోజు ఆటముగిసే సరికి 22 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 43 పరుగులు చేసింది. ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ (16) టాప్ స్కోరర్ గా నిలిచాడు. మిషెల్ స్టార్క్ రెండు వికెట్లతో ఆకట్టుకున్నాడు. పేసర్లకు అనుకూలించే పిచ్ పై టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆసీస్ కు ఏదీ కలిసి రాలేదు. ఉస్మాన్ ఖవాజా డకౌట్ కాగా, కామెరాన్ గ్రీన్ (4) త్వరగానే ఔటయ్యాడు. కాసేపటికే మార్నస్ లబుషేన్ (17), డేంజరస్ ట్రావిస్ హెడ్ (11) కూడా ఔట్ కావడంతో 67/4 తో కష్టాల్లో పడింది. ఈ దశలో వెటరన్ స్టీవ్ స్మిత్ అద్భుత ఫిఫ్టీ (112 బంతుల్లో 66, 10 ఫోర్లు)తో ఆకట్టుకున్నాడు. తన అనుభవన్నంతా రంగరించి, వెబ్ స్టర్ తో కలిసి గేమ్ చేంజింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. మధ్యలో ఎల్బీ ఔట్ నుంచి తప్పించుకున్న వెబ్ స్టర్ వన్డే తరహాలో ఆడాడు. వీరిద్దరూ ఐదో వికెట్ కు 79 పరుగులు జోడించడంతో ఆసీస్ కోలుకుంది. ఫిఫ్టీ తర్వాత స్మిత్ ఔట్ కాగా, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లను ప్రొటీస్ పేసర్లు పెవిలియన్ కు పంపారు. చివర్లో వెబ్ స్టర్ ఔట్ కావడంతో ఆసీస్ ఇన్నింగ్స్ త్వరగానే ముగిసింది. మిగతా బౌలర్లలో మార్కో యన్సెన్ కు మూడు వికెట్లు దక్కాయి. ప్రస్తుతం ఆసీస్ కంటే 169 పరుగుల వెనుకంజలో సఫారీలు నిలిచారు.ఆసీస్ ని తక్కువ స్కోరుకే ఆలౌట్ చేశామన్న ఆనందం సౌతాఫ్రికాకు ఎక్కువ సేపు మిగలలేదు. ఫస్ట్ ఓవర్ ఆఖరి బంతికి ఐడెన్ మార్క్రమ్ డకౌట్ అవడంతో ప్రొటీస్ వికెట్ల పతనం ప్రారంభమైంది. మూడు ఫోర్లతో కాస్త ధాటిగా ఆడిన రికెల్టన్ కూడా స్టార్క్ కే చిక్కాడు. దీంతో 19 పరుగులకే ఓపెనర్ల వికెట్లను కోల్పోయింది. ఆ తర్వాత కాసేపటికే వియాన్ మల్డర్ (6),, ట్రిస్టన్ స్టబ్స్ (2) ఔట్ కావడంతో ప్రొటీస్ 30/4 తో చిక్కుల్లో పడింది. ఇక మరో ఎండ్ లో చాలా ఓపికగా ఆడిన కెప్టెన్ టెంబా బవుమా (37 బంతుల్లో 3 బ్యాటింగ్), డేవిడ్ బెడింగ్ హామ్ (8 బ్యాటింగ్) మరో వికెట్ పడకుండా రోజును ముగించారు. ఇక ఇప్పటివరకు రెండుసార్లు డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్‌లు జరుగగా, 2021లో న్యూజిలాండ్, 2023లో ఆసీస్ విజేతగా నిలిచాయి. ఈ రెండుసార్లు భారతే రన్నరప్ గా నిలిచింది. ఇక ఈ సారి డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగుతున్న ఆసీస్.. రెండోసారి విజేతగా నిలవాలని భావిస్తోంది. ఇక తొలిరోజే 14 వికెట్లు పడటంతో నాలుగు రోజుల్లోపే ఈ మ్యాచ్ ముగుస్తుందని విశ్లేషకులు



అభిప్రాయ పడుతున్నారు.

### స్టీవ్ స్మిత్ రికార్డుల వర్షం

'క్రికెట్ కా మక్కా' అని పిలుచుకునే లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో సాధించే ఘనత క్రికెటర్లకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఆ స్టేడియంలో చిన్న రికార్డు నమోదైన, పాత రికార్డు బద్దలైనా ప్లేయర్లకు అది ఆ క్షణం ఒక చరిత్ర అవుతుంది. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ స్టీవ్ స్మిత్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మొదటి రోజున చారిత్రాత్మక ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మ్యాచ్‌లో క్లిష్ట పరిస్థితుల్లో బ్యాటింగ్ చేస్తూ, 99 సంవత్సరాల నాటి రికార్డును బద్దలు కొట్టాడు. 1926లో ఆస్ట్రేలియాకు చెందిన వారెన్ బార్డ్స్లీ సాధించిన రికార్డును బద్ధలుకొట్టాడు స్మిత్. ఆస్ట్రేలియా జట్టు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ మ్యాచ్ ను పేలవంగా మొదలుపెట్టింది. మొదటి రోజు ప్రారంభంలోనే కేవలం ఏడు ఓవర్లలోనే జట్టులోని ఇద్దరు స్టార్ బ్యాటర్లు ఔటయ్యారు. అయితే స్టీవ్ స్మిత్ ఒక ఎండ్‌లో క్రీజులో నిలబడి ఓపికగా బ్యాటింగ్ చేశాడు. అతను 112 బంతుల్లో 10 ఫోర్ల సహాయంతో 66



పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో అనేక రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. స్మిత్ ఆడిన ఈ ఇన్నింగ్స్ ఆస్ట్రేలియాకు స్కోరు అందించడమే కాకుండా, లార్డ్స్‌లో టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన విదేశీ బ్యాట్స్‌మన్ గా నిలిచాడు. ఇంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియా మాజీ బ్యాట్స్‌మన్ వారెన్ బార్డ్స్లీ పేరిట ఉంది, అతను 1909 నుండి 1926 వరకు లార్డ్స్‌లో 5 టెస్ట్ మ్యాచ్‌ల 7 ఇన్నింగ్స్‌లలో 575 పరుగులు చేశాడు. స్మిత్ 591 పరుగులు చేశాడు. స్మిత్ ఈ మైదానంలో 2 సెంచరీలు, 3 అర్ధ సెంచరీలు సాధించాడు. ఈ మ్యాచ్ సందర్భంగా స్మిత్ క్రికెట్ చరిత్రలో ఇద్దరు గొప్ప ఆటగాళ్లు అయిన సర్ డాన్ బ్రాడ్‌మన్, గ్యారీ సోబర్స్‌ను కూడా అధిగమించాడు. బ్రాడ్‌మన్ లార్డ్స్‌లో 4 టెస్ట్ మ్యాచ్‌ల 8 ఇన్నింగ్స్‌లలో 551 పరుగులు చేశాడు. గ్యారీ సోబర్స్ 5 టెస్ట్‌ల 9 ఇన్నింగ్స్‌లలో 571 పరుగులు చేశాడు. తన తదుపరి ఇన్నింగ్స్‌లో మరో 9 పరుగులు చేస్తే, లార్డ్స్ లో టెస్ట్ క్రికెట్‌లో 600 పరుగులు చేసిన ప్రపంచంలోని మొదటి బ్యాటర్ అవుతాడు. స్మిత్ లార్డ్స్ మైదానంలో రికార్డుల వర్షం కురిపించాడు. ఇంగ్లాండ్‌లో అత్యధికంగా యాభైకి పైగా స్కోర్లు సాధించి, అగ్రస్థానంలో నిలిచాడు. ఇప్పుడు అతని పేరు మీద 23 టెస్ట్ మ్యాచ్‌లలో 18 సార్లు 50 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన రికార్డు ఉంది. ఇంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన అలన్ బోర్డర్ (25 టెస్ట్‌లలో 17 సార్లు), వెస్టిండీస్ దిగ్గజం వివ్ రిచర్డ్స్ (24 టెస్ట్‌లలో 17 సార్లు) లాంటి దిగ్గజాల పేరిట ఉండేది. తాజా ఇన్నింగ్స్ ద్వారా స్టీవ్ స్మిత్ ఆ ఇద్దరినీ అధిగమించాడు. లార్డ్స్ వంటి ప్రతిష్టాత్మకస్టేడియంలో స్మిత్ పేరు ఇప్పుడు సువర్ణ అక్షరాలతో లిఖించుకుంటున్నాడు. ఒకటి రెండు కాదు పలు రికార్డులను స్టీమ్ స్మిత్ తన పేరిట నమోదు చేసుకుంటున్నాడు.

# మరోసారి చెలరేగిన వైభవ్ సూర్యవంశీ



వైభవ్ సూర్యవంశీ మరోసారి చెలరేగాడు. ఇంగ్లాండ్‌కు బయలుదేరే ముందు NCAలో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. క్రీజులో ఉన్న ఆద్యంతం 200 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన వైభవ్ కేవలం 90 బంతుల్లో 190 పరుగులు చేశాడు. వైభవ్ ఎన్ని సిక్సర్లు బాదాడో ఖచ్చితంగా తెలియదు కానీ క్రీజులో ఉన్నంత సేపు ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ జట్టులో భాగమైన వైభవ్ సూర్యవంశీ కేవలం 7 మ్యాచ్‌లు ఆడి 206 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో 250కి పైగా పరుగులు చేశాడు. అదే సమయంలో, ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసిన వైభవ్ సూర్యవంశీ, క్రిస్ గేల్ తర్వాత ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన రెండవ బ్యాటర్ గా రికార్డు సృష్టించాడు. ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న వైభవ్ ఇంగ్లాండ్‌లో పర్యటించే అండర్-19 జట్టులో చోటు సంపాదించుకున్నాడు. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్‌కు బయలుదేరే ముందు, బెంగళూరులో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో వైభవ్ మరోసారి అభిమానులను అలరించాడు. ఇంగ్లాండ్ పర్యటనలో, భారత అండర్-19 జట్టు ఇంగ్లాండ్ అండర్-19 జట్టుతో 50 ఓవర్ల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతుంది, ఆ తర్వాత 5 మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడుతుంది. దీని తర్వాత, 2 మల్టీ-డే మ్యాచ్‌లు కూడా ఆడతారు.

# నితీష్ రెడ్డి టీమిండియాకు కీలకంగా మారుతాడు

## టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్



టీమిండియా యువ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డిపై టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఇంగ్లండ్‌తో జరిగే అప్‌కమింగ్ టెస్ట్ సిరీస్‌లో నితీష్ రెడ్డి టీమిండియాకు కీలకంగా మారుతాడని జోస్యం చెప్పాడు. బ్యాట్‌తోనే కాకుండా బంతితోనూ మాయ చేస్తాడని తెలిపాడు. మ్యాజికల్ బాల్స్ వేసే సత్తా అతనికి ఉందని కొనియాడాడు.ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టాప్ బ్యాటర్లు విఫలమైన వేళ నితీష్ కుమార్ రెడ్డి బ్యాట్‌తో సత్తా చాటాడు. మెల్‌బోర్న్ టెస్ట్‌లో సెంచరీ కూడా నమోదు చేశాడు. అయితే బౌలింగ్‌లో అంచనాలను అందుకోలేకపోయాడు. ఇంగ్లండ్ పర్యటనకు ఎంపికైన భారత జట్టులో నితీష్ కుమార్ రెడ్డికి చోటు దక్కింది. అయితే అతనికి శార్దూల్ ఠాకూర్ నుంచి పోటీ ఎదురవ్వనుంది. ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన రెండు ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో శార్దూల్ 26.5 ఓవర్లు బౌలింగ్ చేసి 2 వికెట్లు తీసాడు. తాజాగా భారత సన్నాహకాల గురించి మాట్లాడిన మోర్నీ మోర్కెల్.. నితీష్ కుమార్ రెడ్డిని ప్రత్యేకంగా ప్రశంసించాడు.'నితీష్ కుమార్ రెడ్డి ప్రతిభావంతమైన ఆటగాడు. మ్యాజికల్ బాల్స్ వేసే సత్తా అతనికి ఉంది. కాకపోతే అతను తన బౌలింగ్‌లో స్థిరత్వాన్ని పెంచుకోవాలి. దానిపైనే మేము వర్క్ చేస్తున్నాం. ఇది అతని కెరీర్‌కు కూడా చాలా ముఖ్యం. మరింత ఎక్కువగా బౌలింగ్ చేయాలని నితీష్‌కు సూచించాను. బ్యాట్‌తో అతను ఏం చేయగలడో మనందరికీ తెలుసు. కానీ ఇంగ్లండ్ వంటి కండిషన్స్‌లో బౌలింగ్ ఆప్షన్స్ ఉండటం చాలా అవసరం. నితీష్ బౌలింగ్‌లో రాణిస్తే జట్టుకు కీలక ఆటగాడిగా మారుతాడు. అతని బౌలింగ్ జట్టుకు అదనపు ప్రయోజనాన్ని కలిగిస్తుంది.'అని మోర్నీ మోర్కెల్ తెలిపాడు.శార్దూల్ ఠాకూర్, నితీష్ కుమార్ రెడ్డిల్లో ఎవరికి అవకాశం ఇస్తారనే ప్రశ్నకు మోర్నీ మోర్కెల్ తనదైన శైలిలో బదులిచ్చాడు. పిచ్ కండిషన్స్, ఆటగాళ్ల ఫిట్‌నెస్, టీమ్ కాంబినేషన్‌ను బట్టి నిర్ణయం తీసుకుంటామని చెప్పాడు. 'తుది జట్టు ఎంపిక విషయంలో మేం అన్ని విషయాలను పరిగణలోకి తీసుకుంటాం. అయితే టెస్ట్ మ్యాచ్‌కు సరిపోయే ఫిట్‌నెస్, సంసిద్ధత, ఆ పదును తిరిగి పొందారా? అనే విషయాన్ని పరిశీలిస్తాం. ఎందుకంటే కొంతకాలంగా మేం టెస్ట్ మ్యాచ్‌లు ఆడలేదు. ఇంగ్లండ్ కండిషన్స్ అనుకూలంగా ఉండవచ్చు. వాతావరణం మేఘావృతమై ఉండొచ్చు. ఈ కండిషన్స్ మాకు పరీక్షగా నిలుస్తాయి.ఈ సిరీస్‌కు ఎలా సిద్ధం అవ్వాలో జస్‌ప్రీత్ బుమ్రాకు తెలుసు. గత మూడు రోజులుగా బుమ్రా బంతిలో ఉన్న శక్తిని చూసి నేను షాకయ్యాను. బుమ్రా సంతోషంగా ఉండటం చాలా ఉత్సాహాన్ని ఇస్తోంది. ప్రస్తుతానికి అతను ఫిట్‌గా ఉన్నాడు. అతన్ని చాలా జాగ్రత్తగా చూసుకుంటాం. అతని విషయంలో కాస్త తెలివిగా వ్యవహరిస్తాం. ఎందుకంటే బుమ్రా మాకు అత్యంత కీలకం.'అని మోర్నీ మోర్కెల్ చెప్పుకొచ్చాడు.

# కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించడం గౌరవంగా ఉంది

## టీమ్ఇండియా టెస్ట్ టీమ్‌కు కెప్టెన్ శుభ్‌మన్ గిల్



టీమ్ఇండియా టెస్ట్ టీమ్‌కు కెప్టెన్‌గా ఎంపికైన శుభ్‌మన్ గిల్ ఫొటోషూట్ పిక్స్‌ను బీసీసీఐ ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. 25 ఏళ్ల యువకుడు శుభ్‌మన్‌గిల్ ఫొటోలు అంటూ రాసుకొచ్చింది. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కెప్టెన్‌గా తనను నియమించినప్పటి నుంచి భావోద్వేగాలతో నిండిపోయానని గిల్ వెల్లడించాడు.'బీసీసీఐ పోస్ట్ చేసిన వీడియోలో గిల్ చిన్న వయస్సు నుంచి క్రికెట్ ఆడటం ప్రారంభించిన వారు ఇండియా తరఫున ఆడాలని కోరుకుంటారు. అలాగే టెస్ట్ క్రికెట్ ఆడాలని భావిస్తారు. కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించడం చాలా గౌరవంగా ఉందని గిల్ చెప్పాడు. ఇది నాకు పెద్ద బాధ్యత' అని గిల్ అన్నాడు.జూన్ 11న మొదలయ్యే ఇంగ్లాండ్ 5 టెస్ట్‌ల కోసం టీమ్ఇండియా సన్నద్ధమైంది. సీనియర్ ప్లేయర్స్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గత నెలలోనే టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. యువ ప్లేయర్లతో టీమ్ ఇండియా టెస్ట్ మ్యాచ్‌లకు బరిలోకి దిగుతుంది. రోహిత్ రిటైర్మెంట్ తర్వాత గిల్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. జూన్ 20న లీడ్స్‌లో మొదలై, ఆగస్ట్ వరకు ఇంగ్లాండ్ టెస్ట్ పర్యాటన కొనసాగనుంది. టెస్ట్ మ్యాచ్‌లు కోసం గత వారమే టీమ్ఇండియా ఇంగ్లాండ్‌కు చేరుకుంది. భారత ప్లేయర్స్ నెట్‌లో కసరత్తులు మొదలు పెట్టారు. కెప్టెన్ గిల్, మహమ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా ఫాస్ట్ బౌలింగ్‌లో బ్యాటింగ్ చేస్తున్నాడు. ఫాస్ట్ బౌలర్లలో అర్షదీప్ సింగ్ మంచి ఫామ్?లో ఉన్నాడు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# డైరెక్టర్ గా మారనున్న హీరోయిన్?


టాలీవుడ్ ఆడియన్స్ ను కట్టిపడేసిన హీరోయిన్లలో చందమామ కాజల్ కూడా ఒకరు. స్క్రీన్ పై ట్రెండీ గా కనిపించడంతో పాటూ హీరోల పక్కన మాస్ స్టెప్పులేస్తూ తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించిన కాజల్ కేవలం సినిమాలే కాకుండా వెబ్‌సిరీస్‌లు, స్పెషల్ సాంగ్స్ కూడా చేస్తూ తనదైన గుర్తింపు తెచ్చుకుంది. పాన్ ఇండియన్ హీరోయిన్ గాపేరు తెచ్చుకున్న కాజల్, తెలుగు సినిమాల్లో నటించి బాగా పాపులర్ అయింది. మొదట్లో గ్లామరస్ పాత్రల్లో నటించినా, ఆ తర్వాత మగధీర, చందమామ లాంటి సినిమాల్లో మంచి పాత్రలు చేసి మెప్పించిన కాజల్, ఆ తర్వాత తమిళంలో అందాల ఆరబోతకే ఎక్కువగా పరిమితమైంది. మధ్యలో ఒకటి రెండు లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేసినా అవి ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. 2020లో గౌతమ్ కిచ్లుని పెళ్లి చేసుకుని మధ్యలో కొన్నాళ్ల పాటూ కాజల్ ఇండస్ట్రీకి దూరమైంది. బాబు పుట్టాక మళ్లీ ఇండస్ట్రీకి రీఎంట్రీ ఇచ్చిన కాజల్, ప్రస్తుతం కమల్ హాసన్ చేస్తున్న ఇండియన్3లో ఓ కీలక పాత్రలో నటిస్తోంది. దీంతో పాటూ మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టుగా వస్తున్న మైథలాజికల్ మూవీ కన్నప్పలో పార్వతీదేవిగా నటించింది. ఇవి కాకుండా కాజల్ చేతిలో కొత్త అవకాశాలేమీ లేవు. ఓ వైపు కమర్షియల్ యాడ్స్ లో నటిస్తూ, మరోవైపు సొంత బిజినెస్ లతో కూడా కాజల్ బిజీగా ఉంది. అయితే సినిమాల పరంగా తనకు ఛాన్సులు తక్కువైన నేపథ్యంలో మళ్లీ అవకాశాలను దక్కించుకోవాలనే ఆలోచనతో కాజల్ ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే కాజల్ మెగాఫోన్ ను పట్టి డైరెక్టర్ గా సినిమా చేయాలని చూస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. ప్రైమ్ టైమ్ లోకి రావాలనే ఆలోచనతో స్వీయ దర్శకత్వంలో హీరోయిన్ గా సినిమా చేయాలని చూస్తోందట. బాలీవుడ్ లో కమర్షియల్ అంశాలతో ఓ సినిమాను తెరకెక్కించడానికి కాజల్ సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. ఆల్రెడీ కెరీర్లో స్టార్ స్టేటస్ ను ఎంజాయ్ చేసిన కాజల్ ఇప్పుడు వచ్చిన ఆఫర్లను చేసుకుంటూ, వ్యాపారాలను చేసుకోకుండా అనవసరంగా డైరెక్టర్ గా మారి రిస్క్ చేయడం ఎందుకని ఆమె ఫ్యాన్స్ భావిస్తున్నారు. మరి కాజల్ మనసులో ఏముందో చూడాలి.





## ప్రైవేట్ బీచ్‌లో ఫరియా ఎంజాయ్

జాతిరత్నాలు సినిమాతో హీరోయిన్‌గా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ ఫరియా అబ్దుల్లా. ఈ అమ్మడు తెలుగు అమ్మాయి అయినప్పటికీ ఉత్తారది ముద్దుగుమ్మల మాదిరిగా స్కిన్ షో చేయడంతో పాటు, కాస్త అటు ఇటుగా ఉత్తరాది అమ్మాయి అనే విధంగా ఉంటుంది. అందుకే ఫరియా అబ్దుల్లాకు తెలుగులో ఆఫర్లు వచ్చాయి. కానీ అదృష్టం కలిసి రాలేదు. దాంతో ఈమె చేసిన జాతిరత్నాలు మినహా మరే సినిమాలు హిట్ కాలేదు. అయినా కూడా ఈమెకు ఉన్న ఫాలోయింగ్ కారణంగా ఆఫర్లు వస్తున్నాయి. తెలుగులో మాత్రమే కాకుండా ఈమె ఇతర భాషల్లోనూ నటిస్తే బాగుంటుంది అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. టాలీవుడ్‌లో గత ఏడాది ఈమె మత్తువదలరా 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ రెస్పాన్స్ దక్కించుకుంది. దాంతో ఈ అమ్మడికి మరిన్ని ఆఫర్లు వస్తాయని అంతా భావించారు. కానీ అనూహ్యంగా ఈ అమ్మడికి లక్ కలిసి రాలేదు. హీరోయిన్‌గా ఈమెకు రావాల్సిన గుర్తింపు వచ్చినప్పటికీ ఆఫర్లు మాత్రం ఆశించిన స్థాయిలో రావడం లేదని ఆమె అభిమానులు అంటూ ఉంటారు. గతంలో ఈమె చేసిన సినిమాలు, ప్రత్యేక పాటలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఫరియా షేర్ చేసిన వీడియోలు, ఫోటోలు ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇన్‌స్టాలో మిలియన్ ఫాలోవర్స్‌కి పైగా కలిగి ఉన్న ఫరియా అబ్దుల్లా తాను వెళ్లిన పాండిచేరి ప్రైవేట్ బీచ్ అందాలను చూపడంతో పాటు, తాను చేసిన ఎంజాయ్‌ను సైతం చూపించింది. ఫరియా అబ్దుల్లా తన అన్ని అప్‌డేట్స్‌ను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఆమె షేర్ చేసిన ఈ ఫోటోలు, వీడియోలు ఆకట్టుకుంటున్నాయి. నైట్ ఎఫెక్ట్‌లో, పార్టీ మూడ్‌లో తీసిన ఈ ఫోటోలు, వీడియోలు ఫరియా అబ్దుల్లా ఏ రేంజ్‌లో ఎంజాయ్ చేస్తుందో అర్థం అయ్యేలా చేస్తున్నాయి అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నెట్టింట ఈమె షేర్ చేసే ప్రతి పోస్ట్ వైరల్ అవుతూ ఉంటుంది. ఈసారి కూడా ఈమె పోస్ట్ అందరి దృష్టిని తన వైపు తిప్పుకునేలా ఉంది.



## హరిహరవీరమల్లు ఎఫెక్ట్స్ కోసం భారీగా ఖర్చు

హరిహర వీరమల్లు చిత్రం భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. స్టోరీ డిమాండ్ చేయడం వల్ల ఎక్కువగా గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ అవసరం ఏర్పడింది. ఇరాన్ తో పాటు- ఇతర దేశాల్లో -టె-క్నికల్ వర్క్ జరుగుతున్నది. అయితే ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాకపోవడం, హడావిడిగా చివరి నిమిషంలో విడుదల చేయడం ఎందుకనే ఉద్దేశంతో మేకర్స్ మరోసారి మూవీని వాయిదా వేసినట్టు తెలుస్తుంది. ఇంకా ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే దానిపై క్లారిటీ లేదు. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్ నెవర్ బిఫోర్ లెవెల్లో ఉంటుంది అని మేకర్స్ ప్రామిస్ చేశారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బ్రో చిత్రం తర్వాత మళ్లీ సినిమా చేయలేదు. ఆయన సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హరిహర వీరమల్లు చిత్రం జూన్‌లో విడుదల అవుతుందని ఆశగా ఎదురు చూసారు. కాని పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. హరిహర వీరమల్లు సినిమా ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం నిర్మాణ సారథ్యంలో రూపొందుతుంది. ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడితోపాటు- జ్యోతికృష్ణ దర్శకత్వ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సినిమా వాస్తవంగా జూన్ 12వ తేదీన రిలీజ్ కావాల్సి ఉన్నప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, కొన్ని వీఎఫ్ఎక్స్ వర్కులు పూర్తి కానందున మూవీ వాయిదా పడింది. తాజా సమాచారం ప్రకారం హరిహర వీరమల్లులో మొత్తం 6000 విఎఫ్ఎక్స్ షాట్స్ ఉన్నాయట. అలాగే ప్రతీ షాట్ లో 10 లేయర్స్ ఉంటాయని, మొత్తం వర్క్ అంతా ఒకెత్తు అయితే ఒక్క క్లైమాక్స్ పోర్షన్ విఎఫ్ఎక్స్ వేరే లేవల్‌లో ఉ ంటుందట. దీనికోసమే మేకర్స్ ఏకంగా 25 కోట్లు వెచ్చించినట్టుగా తెలుస్తుంది. సినిమా అద్భుతంగా వచ్చేందుకు మేకర్స్ ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని ఆడియెన్స్ కి మంచి ఎక్స్ పీరియన్స్ ఇచ్చేలా సిద్ధం చేస్తున్నారట. జూన్ 12న రిలీజ్ కావల్సిన ఈ చిత్రం వాయిదా పడడంతో జులై 4న రిలీజ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.. అయితే ఆ రోజు విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' విడుదల కానున్నట్లు- మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.




## బేబీబంప్‌తో లావణ్య త్రిపాఠి

మెగా బ్రదర్ ముద్దుల తనయుడు వరుణ్ తేజ్‌ని వివాహం చేసుకొని మెగా కోడలిగా మారింది లావణ్య త్రిపాఠి. ఈ జంట కొన్నాళ్లు సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపి ఆ తర్వాత పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకొని అనంతరం పెళ్లి పీటలెక్కారు. తాజాగా వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి మాల్దీవులలో ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా మాల్దీవులలో ఈ ఇద్దరు తమ వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నారు. అయితే వారు ఇలా టూర్ కు వెళ్ళినట్లు- సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మాల్దీవుల విహారయాత్ర నుండి ఒక పిక్‌ని లావణ్య త్రిపాఠి షేర్ చేసింది. మాల్దీవ్స్‌కి వెళ్లిన లావణ్య తన ఇన్‌స్టాలో భర్తతో కలిసి దిగిన పిక్ షేర్ చేయగా, ఇందులో లావణ్య బేబి బంప్‌తో కనిపిస్తుంది. ఇది చూసి నెటిజన్స్ క్యూట్ కామెంట్స్ చేస్తున్నారు. వెయిటింగ్ అంటూ ఆ పోస్ట్‌కి కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2023 నవంబర్‌లో ఇటలీలో జరిగిన ఒక విలాసవంతమైన డెస్టినేషన్ వివాహంలో వివాహం చేసుకున్నారు. ఈ జంట తరచుగా విహార యాత్రలకి వెళుతూ అందమైన క్షణాలను పంచుకుంటారు మరియు ఇప్పుడు లావణ్య పంచుకున్న పోస్ట్ మాత్ర వైరల్ అయింది. లావణ్య బేబి బంప్ పిక్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. లావణ్య కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత సినిమా రంగానికి దూరమైన లావణ్య, ఇటీ-వల ఒక సినిమాతో రీఎంట్రీ- ఇవ్వనున్నట్లు- ప్రకటించారు. అయితే, ఆ తర్వాత తాను గర్భవతి కావడంతో ఆ షూటింగ్ కూడా మధ్యలోనే ఆపేసి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల లావణ్య తన పెంపుడు కుక్క మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటు-న్న తన పెంపుడు కుక్క మృతి చెందిన విషయాన్ని లావణ్య తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన పెంపుడు కుక్క మరణం లావణ్యని తీవ్ర భావోద్వేగానికి గురి చేసింది.

## వెంకటేశ్, ఎన్టీఆర్‌లతో త్రివిక్రమ్ సినిమాలు

### అధికారికంగా ప్రకటించిన నిర్మాత నాగవంశీ



ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమాలపై ప్రేక్షకుల్లో అంచనాలు ఎప్పుడు తారా స్థాయిలో ఉంటాయనే విషయం తెలిసిందే. కానీ గత కొద్ది రోజులుగా త్రివిక్రమ్ తదుపరి సినిమాల పై అనేక ఊహాగానాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రొడ్యూసర్ నాగవంశీ వాటికి పూర్తి స్థాయిలో క్లారిటీ ఇచ్చారు. తాజాగా నాగవంశీ తన ట్విటర్ ద్వారా.. 'ఇట్స్ అఫీషియల్... త్రివిక్రమ్ తదుపరి రెండు సినిమాలు ఇప్పటికే లాక్ అయ్యాయి. వాటిలో ఒకటి వెంకటేష్ గారితో, మరొకటి జూనియర్ ఎన్టీఆర్‌తో. త్రివిక్రమ్ పేరుతో వేరే హీరోల గురించి వస్తున్న కథనాలు కేవలం ఊహాగానాలు మాత్రమే' అని పేర్కొన్నారు. ఈ ప్రకటనతో త్రివిక్రమ్ అభిమానుల్లో నెలకొన్న సందేహాలకు చెక్ పడింది. ప్రత్యేకంగా వెంకటేష్, ఎన్టీఆర్‌లతో ఆయన రూపొందించనున్న సినిమాలపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇద్దరూ పాన్ ఇండియా స్థాయిలో పాపులారిటీ- కలిగిన స్టార్లు కావడం వల్ల, ఈ సినిమాల పై అటు- ఇండస్ట్రీలోను, ఇటు- ప్రేక్షకుల్లోను భారీ ఆసక్తి నెలకొంది. త్రివిక్రమ్ టస్టైల్‌లో వినోదం, భావోద్వేగం, క్లాస్-మాస్ మిక్స్ ఉండే ఈ రెండు ప్రాజెక్టులు ఎలా ఉ ండబోతున్నాయనే దాని పై అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# రోడ్డు ప్రమాదాన్ని పరిశీలించిన పేట జిల్లా ఎస్పీ




**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 12 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ మండలం బొందలకుంట గ్రామ స్టేజి వద్ద తెల్లవారుజామున 167 జాతీయ రహదారి పై ఆగి ఉన్న లారీని వెనుక నుండి వోల్వో బస్సు ఢీకొనడం వల్ల అందులో ఉన్న 18 మందికి గాయాలు అయినందున జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ సంఘటన స్థలానికి వెళ్లి రోడ్డు ప్రమాదం జరిగిన విధానాన్ని పరిశీలించి క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు తెలిపారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వోల్వ బస్సు కర్ణాటకలోని శివమొగ్గ నుండి హైదరాబాద్ వెళ్తుండగా మక్తల్ మండలం బొందలకుంట గ్రామ స్టేజ్ దగ్గర లారీ రిపేరు నిమిత్తం ఆగి ఉన్నందున హైవే పెట్రోలింగ్ పోలీసులు లారీని గమనించి అక్కడ కోన్స్ అడ్డుగా ఏర్పాటు చేయడం జరిగిందని అయినా బస్సు డ్రైవర్ వేగంగా, నిర్లక్ష్యం వల్ల మరియు వర్షం పడినందున రోడ్డు ప్రమాదం జరిగిందని తెలిపారు. జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో రివ్యూ మీటింగ్స్ నిర్వహించి ఎక్కడెక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించి అక్కడ సైన్ బోర్డ్స్ , దంబుల్ ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు, రేడియం స్టిక్కర్లు వేయించడం జరుగుతుందని మరియు పోలీస్ శాఖ తరఫున బారి కేడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అయినా అనుకోకుండా అక్కడ కూడా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని పూర్తి స్థాయిలో నివారించడానికి తగిన చర్యలు తీసుకుంటామని ప్రధాన రహదారిపై వాహనాలు నిల్పకుండా హైవే పెట్రోలింగ్ పోలీసులు మరియు లోకల్ పోలీసులు నిరంతరం హైవే పై పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉంటారని వాహనదారులు సాధ్యమైనంతవరకు రోడ్డు ప్రక్కల ఉన్న ఖాళీ స్థలంలో వాహనాలన్నీ నిల్పాలని కోరారు. అనుకోకుండా వాహనాల రిపేరు ఏర్పడిన రోడ్డుపై తగిన సూచికలను ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు నివారించాలని అధికారులకు తెలియజేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఎస్పీ తో పాటు మక్తల్ సీఐ రాంలాల్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఉన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరికి ఘన సన్మానం



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 12 :** హైదరాబాదులోని బంజారాహిల్స్ 12 లో మినిస్టర్ క్వార్టర్స్ లో కోటర్స్ 1 రాష్ట్ర పశువర్ధక శాఖ మంత్రివర్యులు గౌరవ డాక్టర్ వాకిటి శ్రీహరి గారి గృహప్రవేశం సందర్భంగా వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య గారితో కలిసి మంత్రి గారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ దివ్యాంగుల కొరకు ఎల్లవేళల తన సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు ఎగ్గు బిర్యానీ

**నారాయణపేట జిల్లా సిడిపిఓ సరోజిని**



**నేటి సాక్షి, నారాయణపేట:** గ్రామీణ ప్రాంతాల్లో ఉండే అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు ఎగ్ బిర్యానీ ఏర్పాటు చేస్తున్నట్లు నారాయణపేట జిల్లా సిడిపిఓ సరోజినీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల కొండన్న, మరికల్ మండల ఎంఈఓ మనో రంజని, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి అంగన్వాడి కార్యకర్తలు ఆయలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలోనే పిల్లలకు ఉజ్వల భవిత

**మండల విద్యాశాఖ అధికారిబాలాజీ**




**నేటి సాక్షి, నారాయణపేట,జూన్ 12 :** నైపుణ్యం గల ఉపాధ్యాయుల బోధనతో ప్రభుత్వ బడుల్లోనే పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తు నిర్మాణం అవుతుందని నారాయణపేట మండల విద్యాశాఖ అధికారి, తపస్ జిల్లా కార్యదర్శి రవికుమార్ అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బడిబాట ప్రచార రథం మండలంలోని అమ్మిరెడ్డిపల్లి, అప్పంపల్లి, బసిరెడ్డిపల్లి, బొమ్మన్ పాడ్ పాఠశాలలకు వచ్చిన సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ బడి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తపస్ సామాజిక బాధ్యతతో చేస్తున్న వినూత్న ప్రచార కార్యక్రమాన్ని అయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చిన్న నరసింహులు, తపస్ నాయకులు లింబ్యా నాయక్, శ్రీకాంత్, రాములు, విశ్వనాథ్, భాగ్య రాజ్, వెంకట్రాములు, శంకర్, వాల్యానాయక్, పాండు, శ్రీను గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలి

**బిజెపి జిల్లా నాయకులు కే. నర్సంగ గౌడ్**



**నేటి సాక్షి, :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తమ సత్తాను చూయించాలని బిజెపి నారంపేట జిల్లా నాయకులు కే నర్సం గౌడ్ కోరారు. గురువారం నారంపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో బిజెపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇన్చార్జి ఉమేష్ కుమార్ హాజరయ్యారు. మరికల్ మండల నూతన కమిటీని వేదికపై పిలిచి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 40 మంది పైగా ఎన్నుకోవడం జరిగిందని వారు వివరించారు. మరికల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మంగలి వేణుగోపాల్, రమేష్ కుమార్, మహేష్ కుమార్, రాజేష్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**నేటి సాక్షి :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. గురువారం చందుర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల దుస్తులు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ప్రభుత్వవిప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి విద్యార్థులకు మెరుగైన వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని గురుకులాల్లో డైట్ చార్జీలు 40%, కాస్మోటిక్ చార్జీలు 200% పెంచారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే విద్యార్థులందరికీ ఒకే రకమైన నాణ్యమైన రుచికరమైన పౌష్టిక ఆహారం అందించడానికి ఒకే మెను తయారుచేసి అందిస్తున్నామని వివరించారు. ఉపాధ్యాయులు చెప్పేది వింటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు పోవాలని పిలుపు ఇచ్చారు. ప్రభుత్వం



నాణ్యమైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తుందని తెలిపారు. విద్యా రంగానికి పెద్ద పీట వేస్తూ డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలను చేపట్టిరని తెలిపారు. శిక్షణ తరగతులు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని ప్రతి పెద విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో నిర్మాణం కోసం 200 కొట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టీ, బీసీ విద్యార్థులకు సైతం ఇంటర్నేషనల్ స్థాయిలో విద్య అందిస్తున్నామన్నారు. మన ప్రాంతలో రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గత పదేళ్లుగా నిర్లక్ష్యంగా మారిన విద్యలో మార్పు తీసుకువచ్చి, పెద విద్యార్థులకు మంచి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగి తల్లిదండ్రుల ఆశాయలను నెరవేర్చాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను స్వంత బిడ్డల వలె చూసుకుంటుంది. రాష్ట్రంలో విద్య సంవత్సరం మొదలు కాక ముందే రాష్ట్రంలోని ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.

**ఉపాధ్యాయుడిని అభినందించిన విప్....**

మండల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కపిల నరేష్ తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో మూడవ తరగతిలో చేర్పించి విప్ చేతుల మీదగా అడ్మిషన్ పొందడం జరిగింది.. ప్రభుత్వ ఉపాధ్యాయుడై ఉండి తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం పట్ల విప్ నరేష్ ను అభినందించారు. ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి కృషి చేయాలని తెలిపారు.

# సుపరిపాలనకు ఏడాది-కూటమి నాయకులు సంబరాలు

## వెదురుకుప్పం మండలంలో కూటమి నాయకులు భారీ కేక్ కటింగ్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** వెదురుకుప్పం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుపరిపాలన సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వెదురుకుప్పం మండల కేంద్రంలో సూపరి పాలన సక్సెస్ పై కుటమి నాయకులు సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు మోహన్ మురళి తెలుగు యువత అధ్యక్షులు కిషన్ చందు,బిజెపి కౌన్సిల్ మెంబర్ హనుమంత్ రెడ్డి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పురుషోత్తం నాయకులు నరసింహ యాదవ్ బాబు నాయుడు చంద్రబాబురెడ్డి, బాబు రెడ్డి, వరప్రసాద్, కుమర్, గిరిరెడ్డి, మురళి,చంగలపండురెడ్డి, భాస్కర్ నాయుడు మోహన్,మధు,సునీల్ వర్మ సుధాకర్ రెడ్డి దామోదర్ రెడ్డి మహేష్ బి.ఎం.రవి రాజగోపాల్ సతీష్ నాయుడు, అనిల్,మోహన్ యాదవ్ ,వెంకటరమణారెడ్డి ,భాస్కర్ రెడ్డి, వెంకటేష్, గాంధీ, జయరామయ్య, ప్రశాంత్, వాసు జనసేన నాయకులు యతీశ్వర్ రెడ్డి,శేఖర్, బిజెపి నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి,గోవింద్ రెడ్డి, వేణు, తదితరులు పాల్గొన్నారు

# శాఖల కేటాయింపు పై హర్షం-ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

**నేటి సాక్షి :**ఇటీవలే తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ-స్వీకారం చేసిన డాక్టర్ వాకిటి శ్రీహరి ముదిరాజ్ గారికి తెలంగాణ రాష్ట్ర క్రీడా, యువజన , మత్స్య పశుసంవర్ధక డైరీ శాఖలో కేటాయించడంపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి మక్తల్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఏ. రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసి వేణుగోపాల్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి , కోమటిరెడ్డి ఇతర మంత్రులు, సహకరించిన కాంగ్రెస్ నాయకులు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. దాదాపు 30 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీ నే నమ్ముకొని ఉన్న వాకిటి శ్రీహరి లాంటి సామాన్య వ్యక్తికి మంత్రి పదవి ఇచ్చి అందలమెక్కించిన సంఘటన కేవలం కాంగ్రెస్ పార్టీలోనే జరుగుతుందని, తొలి నుంచి పార్టీని నమ్ముకున్న వ్యక్తులకు పదవులు ఖాయమనే భరోసా, వాకిటి శ్రీహరితో రుజువైందని, ఇలాంటివి ఇతర ఏ పార్టీల్లోనూ సాధ్యం కావని.. రాబోయే రోజుల్లో వాకిటి శ్రీహరి గారికి కేటాయించిన శాఖలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించి, అన్ని జిల్లాల్లోనూ ఆయా శాఖల పరంగా ముందంజలో ఉండేలా ఆయనకు అందరూ సహకరించాలని కోరారు.

**ఇట్లు మీ ఏ .రవికుమార్ అధ్యక్షులు మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ**



# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలు

## రాష్ట్ర ప్రభుత్వం తరపున విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాల పంపిణీ

**నేటి సాక్షి తిరుపతి జిల్లా ( బాదూరు బాల) :** వేసవి అనంతరం పాఠశాలలు పునః ప్రారంభవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు పంపిణీ కార్యక్రమం గురువారం మండలంలోని కమ్మకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి అధికారి మార్కొండయ్య నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం తమ బాధ్యతగా భావిస్తోందని అందులో భాగంగా ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతోందని తెలిపారు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్య ఒక్కటే మార్గం అని తెలిపారు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులతో పాటు, అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని విద్యార్థులు చదువుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఏర్పాటు చేసిందని ఇప్పటికే మండల పరిధిలోని అన్ని పాఠశాలలకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పంపించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయరాలు సునీత , కమిటీ చైర్మన్ చిట్టిబాబు,ఉపాధ్యాయులు కృష్ణార్జున రెడ్డి,దిలీప్ కుమార్, ఎస్ ఎల్ టి ఎ జిల్లా



అధ్యక్షుడు దొడ్డాఉమామహేశ్వరరావు, వెంకటరామయ్య, శాంతి, భార్గవి, జ్యోతి,విద్యార్థులు పాల్గొన్నారు

# మండలాన్ని సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి

## డీఈఓ శ్రీరామ్ మొండయ్య

**నేటి సాక్షి, గన్నేరవరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలంలోని వివిధ పాఠశాలలను ఎంఈఓ ఆఫీసును జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ శ్రీరామ్ మొండయ్య గురువారం సందర్శించారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బడిబాటలో భాగంగా మెగా పీటియంలో పాల్గొని ప్రభుత్వ పాఠశాల యందు విద్యార్థులకు కల్పించే సౌకర్యాలు గూర్చి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించినారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయ బృందం ఉందని విశాలమైన తరగతి గదులు, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన ఉంటుందని తెలిపారు.బడి ఇడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. అనంతరం మండల విద్యాధికారి కార్యాలయాన్ని సందర్శించి పాలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. గన్నేరువరం మండల కేంద్రంలో కేజీబీవీ కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించి త్వరలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు . దశబ్ద కాలం తర్వాత గోపాల్ పూర్ లో మూతపడిన పాఠశాలను పునః ప్రారంభించారు. గన్నేరువరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జీసిడిఓ కృపారాణి, మండల విద్యాధికారి కె రామయ్య, జంగపల్లి



పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద తదితరులు పాల్గొన్నారు.

# దళితున్ని మోసం చేసిన టీజేఎస్ అధ్యక్షులు

## నా డబ్బులు ఇప్పించండంటూ బుగ్గారం రాయలింగు కలెక్టర్ కు పిర్యాదు

**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా జనసమితి పేరు చెప్పి, ఇష్టం వచ్చినట్టు కులం పేరుతో దుశిస్తూ, బెదిరింపులకు గురిచేస్తున్న చుక్క గంగారెడ్డి పై చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన దళితుడైన నక్క రాయలింగు జిల్లా కలెక్టర్ కు గురువారం పిర్యాదు చేశారు. భూమి పట్టాచేయిస్తున్నానని దళితుడి దగ్గర డబ్బులు తీసుకుని పట్టా చేయించక తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు, వీడిసి ఎండిసి అధ్యక్షుడు చుక్క గంగారెడి మోసం చేశాడని నక్క రాయలింగు జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.నక్క రాయలింగు తెలిపిన వివరాల ప్రకారం...బుగ్గారం గ్రామంలో నాకు కొంతవ్యవసాయ భూమి ఉండగా అది ధరణిలో పట్టా కాలేదు పట్టా కొరకు మా గ్రామానికి చెందిన తెలంగాణ జన సమితిపార్టీ జిల్లా అధ్యక్షుడు, సినియర్ జర్నలిస్టు చుక్క గగారెడ్డి ని ఈవిషయంలో ఏదైనా సహాయం చేయగలరని అడిగాను. దానితో గంగారెడ్డి స్పందించి పటా కోసం రూ. 1. 20లక్షలు ఖరవుతాయని, ఇట్టి డబ్బులు ఆఫీసర్లకు ఖర్చవుతాయని అందులో అధికారులకు ఇవ్వాలని ముందుగా 50 వేలు ఇవ్వాలని అడుగగా అట్టి 50 వేలు ఇచ్చానని తెలిపారు. ఆరు నెలలు గడుస్తున్నా ఎటువంటి పని కాలేదని, దాంతో నేను నా డబ్బులు నాకు ఇవ్వాలని అడిగితే నన్ను కులం పేరుతో దూషిస్తూ ఇష్టం ఉన్నటు మాటాడుతున్నాడని కలెక్టర్ కు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు.ఇంకా ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో, ఎక్కడకెళ్ళి చెప్పుకుంటావో చెప్పుకో అని గంగారెడ్డి బెదిరిస్తున్నాడని, ఈవిషయం బుగ్గరంలో ఎవరికి చెప్పినా ఆయన జోలికి ఎవరు పోవట్లేదని,అడగడం లేదని తుదకు మీకు నా బాధ తెలియజేస్తున్నానని రాయలింగు చెప్పుకొచ్చారు. నేను ముందుకెళ్ళి అడుగుతే నన్ను కులం పేరుతో దూషిస్తున్నాడని పేర్కొన్నారు.నేను విలేకరిని నన్ను ఎవ్వరూ ఏం చేయలేరంటూ నీ దిక్కున చోట చెప్పుకొ అంటు బెదిరిస్తున్నాడనీ వాపోయారు.నాకు నలుగురు



కూతుర్లు, ఆర్థికంగా వెనకబడ్డ పరిస్థితి ఉందని, దయచేసి నా డబ్బులు నాకు ఇప్పించి ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాయాలింగు కలెక్టర్ ను కోరారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం

## బుగ్గారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్

**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ఇళ్ళు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించామని బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్ లు అన్నారు.కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు గురువారం ముగ్గులు పోశారు.ఈ సందర్భంగా సుభాష్, నర్సాగౌడ్ లు మాట్లాడుతూ..గత ప్రభుత్వ పాలనలో బుగ్గారం మండల కేంధ్రానికి చెందిన బుధారపు కళావతి, బుదారపు లక్ష్మి ల ఇండ్లు అగ్నిప్రమాదం జరిగి దగ్ధం కావడం జరిగిందని సమయంలో ఎవరు ఏమి పట్టించుకోకపోవడంతో మేమే వారికీ ధైర్యం చెప్పామన్నారు. బాధితులకు అప్పటి ప్రభుత్వం నుండి ఎలాంటి సాయం అందలేదని, కనీసం ఎలక్షన్ల ముందు బి ఆర్ ఎస్ పాలనలో ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ మంజూరు పత్రాలు కూడా ఇవ్వలేక పోయారని సుభాష్, నర్సాగౌడ్ లు విమర్శించారు. ఘటన జరిగిన సమయంలొ తక్షణ సహాయం కింద వారికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మన కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, మా ప్రభుత్వం వచ్చాక మీకు ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని ఇచ్చిన హామీ మేరకు



మొదటి విడతలోనే మంజూరు చేయించి నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు భావోద్వేగంతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారని వారు వివరించారు.

# పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ

## మరికల్ ఎంఈఓ మనోరంజని



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 12 :** పేట జిల్లాలోని మరికల్ మండలం లోని మండల వనరుల కేంద్రం నందు పాఠ్యపుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారిని మనోరంజని గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్నీ వసతులతో మెరుగైన విద్యను అందిస్తున్నామని ప్రతి పాఠశాలకు ఉచిత పాఠ్యపుస్తకాల తో పాటు ఉచిత యూనిఫాం మరియు నోటు పుస్తకాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ విద్యాసంవత్సరం పాఠ్య పుస్తకాలు యు డి ఐ ఎస్ ఈ ప్రకారం మండలం లోని ప్రతి పాఠశాలకు వంద శాతం ఇవ్వడం జరిగింది. కాబట్టి విద్యార్థులను వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల ల్లో చదివేవిదంగా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగరత్నమ్మ ,బాల నారాయణ , రామ్ రెడ్డి , సిఆర్పిలు శివ కుమార్, అరుణ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ప్రవీణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గన్నేరువరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సై జి. నరేందర్ రెడ్డి కి ఘన సన్మానం




**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై జి. నరేందర్ రెడ్డి ని గన్నేరువరం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాత్రికేయ మిత్రులతో గురువారం రోజున మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్ర అంజయ్య గౌడ్,తేళ్ల రవీందర్, బోడ ప్రతాప్ రెడ్డి, బుర్ర కోటేష్ గౌడ్, బుర్ర రాజ్ కోటి గౌడ్, మరియు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యయి వెంకటయ్య గౌడ్

## విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు




**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.... ఎప్పుడు లేని విధంగా ఈ సంవత్సరం పాఠశాల పున :ప్రారంభం అయిన వెంటనే ప్రభుత్వం నుంచి పాఠశాలకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ మరియు దుస్తులు ముందుగానే రావడంతో ఈరోజు విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ మరియు దుస్తులు ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ అధ్యక్షులు జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ యూత్ అధ్యక్షుడు కిష్టం పేట రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా దళిత, బహుజన సంఘాలు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి శాలువతో సన్మానించి అంగరంగ వైభవంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, కాంగ్రెస్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

11

శుక్రవారం
13 జూన్ 2025


## మోడల్ స్కూల్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ




**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మోడల్ స్కూల్‌లో గురువారం విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,మరియు ఏక రూప దుస్తులు పంపిణీ కార్యక్రమం ప్రిన్సిపాల్ సంగీత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ పులికృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్‌లో అందుబాటులో ఉన్న అత్యుత్తమ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంచి భవిష్యత్ కోసం చదువుతో పాటు శ్రద్ధ, క్రమశిక్షణ కూడా అవసరం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బండిపల్లి రాజు, ఎర్రల రాజు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు యువకులపై కేసు నమోదు

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :**హన్మకొండ ట్రాఫిక్ పోలీసులు బుధవారం కేయూ జంక్షన్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో మద్యం సేవించి వాహనం నడిపి ట్రాఫిక్ పోలీసులకు సాయి కుమార్ అనే యువకుడు పట్టు బడటంతో ట్రాఫిక్ పోలీసులు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుంటున్న క్రమంలో నిందితుడు సాయి కుమార్ పిలుపు మేరకు తనిఖీ నిర్వహిస్తున్న ప్రదేశానికి వచ్చిన మిగితా ఇద్దరు నిందితులైన రవీందర్, ఆరీఫ్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ ను ముగ్గురు నిందితులు అతని విధులను నిర్వహించకుండా ఆటంకం పర్చడమే కాకుండా ట్రాఫిక్ కానిస్టేబుల్ ని దుర్భాషలాడారు. ఈ సంఘటన పై హన్మకొండ ట్రాఫిక్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదుతో కేయుసి పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసినట్లుగా ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ సీతా రెడ్డి వెల్లడించారు.

## మాజీ సైనికుని మృతదేహానికి నివాళులు అర్పించిన మాజీ ఉపముఖ్యమంత్రి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**గంగాధర నెల్లూరు నియోజకవర్గ పరిధిలోని శ్రీరంగరాజపురం మండలం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు, మాజీ సైనికుడు ఊమయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి.ఈ సందర్భంగా మాజీకి డిప్యూటీ నారాయణస్వామి మాట్లాడుతూ. అన్నివేళలా పార్టీని నమ్ముకున్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటాననీ, వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున ఆదుకుంటామని మృతుని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ సరిత జనార్ధన్, ఎంపిటిసి సభ్యులు సిద్దయ్య,సర్పంచ్ హరితా కుప్పయ్య, నాయకులు భూపతి రెడ్డి, యోగానందం, జయ, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ పంపిణీ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :**తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ పాఠ్య పుస్తకాలు ,స్కూల్ యూనిఫాం లను గురువారం మండలంలోని కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్య వల్ల సాధ్యపడుతుందని ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేందుకు మౌలిక వసతులతో పాటు విద్యను అందించాలని కోరారు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పేద విద్యార్థులకు నైతికత పెంపొందించే విధంగా విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు దృష్టి లో ఉంచుకొని అన్నిరంగాల్లో ముందుకు వెళ్ళేందుకు కార్యాచరణకు శ్రీకారం చుట్టారని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సభాపతి, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు ,శోభారాణి, చంద్రశేఖర్ నాయక్, కామేశ్వరి,జయశ్రీ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ఘన సన్మానం



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** టీపీసీసీ ఉపాధ్యక్షులుగా నియామకమైన నమిండ్ల శ్రీనివాస్ ని వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాజిపేట్ మండలం 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్. ఈ సందర్భంగా శాల్వాతో సన్మానించి పూల గుచ్చంతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రడపాక కిషన్, చింటూ, జావిద్, చిన్న , తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలి

### భారతీయ జనతా పార్టీ బుగ్గారం మండల అధ్యక్షులు మెడ వేణి శ్రీధర్



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ )** : బుగ్గారం :బుగ్గారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు మేడ వేణి శ్రీధర్ అధ్యక్షతన బిజెపి మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథి బిజెపి జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ రాష్ట్ర స్వచ్ఛభారత్ కన్వీనర్ మంచే రాజేష్ వచ్చారు కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడ వేణి శ్రీధర్ మాట్లాడుతూ 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన వికసిత్ భారత్ లక్ష్యంగా దేశంలో సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారతదేశం నాలుగవ స్థానానికి చేరుకుందని రానున్న రోజుల్లో అమెరికా,జర్మనీ తర్వాత అతిపెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా.అవతరించబోతుందని అన్నారు. 11 ఏళ్ల పాలనలో దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తీసుకువచ్చిన ఉచిత సిలిండర్, ఇంటింటికి మరుగుదొడ్డి, గత అయిదేళ్లుగా ఉచిత బియ్యం పంపిణి, కిసాన్ సమ్మాన్ నిధి,అసంఘటిత కార్మికులకు ఏడాదికి 12 రూపాయలకే బీమా, బేటీ పడావో బేటీ బచావో, పెద్దనోట్లు రద్దు లాంటి సంక్షేమ పథకాలను అమలు చేసి దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి రాజ్యాంగ ఫలాలు అందే విదంగా కృషి చేస్తున్నారని అన్నారు. మరోపక్క 370 ఆర్టికల్ రద్దు, వక్ఫ్ బోర్డు సవరణ,జాతీయ రహదారుల అభివృద్ధి, రైల్వే లైన్ ల అభివృద్ధి, ఇవాళ జమ్ము కాశ్మీర్ లో కొండల మధ్య రైళ్లు పరుగెడుతున్నాయంటే మోడీ చొరవవల్లనేనని అన్నారు.మోడీజీ తీసుకొచ్చిన అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటింటికి ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు కృషిచేసి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. బిజెపి రాష్ట్ర శాఖ సూచన మేరకు జూన్ 5 నుండి ఆగస్టు 15 వరకు ప్రతి బూతులో కనీసం 11 మొక్కలు నాటి వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. ఆత్మనిర్భర్ లో భాగంగా మేక్ ఇండియా,మేడ్ ఇండియా,స్కిల్ ఇండియా లాంటి పథకాల ద్వారా భారతదేశం సొంత పరిజ్ఞానంతో ఆపరేషన్ సింధూర్ లో ప్రయోగించబడిన బ్రహ్మోస్ మిస్సైల్స్ ప్రపంచాన్ని నివ్వెర పోయేలా చేశాయని అన్నారు.ఇట్టి సమావేశంలో బుగ్గారం మండల ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాస్ దొన కొండ అనిల్ బిజెపి మండల ఉపాధ్యక్షులు కేతి రవీందర్ రెడ్డి బండారి సత్తన్న, కార్యదర్శి నరేష్ సునీల్ కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు కందునూరు లచ్చయ్య బీజేవైఎం మండల అధ్యక్షులు చీపిరిశెట్టి మధుకర్ భూత్ అధ్యక్షులు వడకాపురం సతీష్ చెట్ల సునీల్ పంచిత మల్లేష్ గడ్డం మహేష్ గోలి లింగారెడ్డి సంపత్ రావు తదుపరులు పాల్గొన్నారు

# రైతు భరోసా కు ఎగనామం-ఇందిరమ్మ ఇళ్లలో గోల్‌మాల్



### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆగ్రహం

**నేటి సాక్షి, బెజ్జంకి :**రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా సహాయాన్ని ఇప్పటికీ అందజేయకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని పేర్కొంటూ, ఈ రోజు బెజ్జంకి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి మండిపడ్డారు.

**ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ**

రైతులు పొద్దు తిరుగుడు విత్తనాలు అమ్మిన 3 నెలలు అవుతోంది, ఇంకా డబ్బులు వారి ఖాతాల్లోకి జమ కాలేదని, వెంటనే రైతుల ఖాతాలో డబ్బు జమ చేయాలన్నారు. ఇది రైతు మీద ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని, రైతులు దుక్కిదున్ని విత్తనాలు వేసే సమయం వచ్చినా ఇప్పటికీ రైతు భరోసా అందలేదు. ఇప్పటివరకు మూడు దఫాలుగా రైతు భరోసా బాకీ పడింది. ఇది రైతులపై బూటకపు ప్రేమ చూపే కాంగ్రెస్ ప్రభుత్వ అసలైన వైఖరిని బయట పెడుతోందన్నారు.అలాగే ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హుల స్థానంలో అనర్హులకే ఇళ్లు కేటాయించడం జరుగుతోందని,కమిటీ పేరుతో డబ్బులు తీసుకొని ఇళ్లు కేటాయించారనే ఆరోపణలు వస్తున్నాయన్నారు. స్థలం, వ్యాపారం ఉన్న వారికీ, స్థానికంగా లేని వారికి ఇళ్లు ఇచ్చారని, అర్హులకు అన్యాయం జరుగుతుందని మండల ప్రజలంతా బహాటంగానే మాట్లాడుతున్న అధికారులు సమాధానం చెప్పలేక పోతున్నారని, ఈ అవకతవకలపై త్వరలోనే అర్హులైన లబ్ధిదారులతో కలిసి అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నాకు సిద్ధమవుతామని మహిపాల్ రెడ్డి హెచ్చరించారు.ఈ సమావేశంలో లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చు రాజయ్య, చింతలపల్లి సంజీవ రెడ్డి, దుంబాల రాజా మహేందర్ రెడ్డి, జెల్ల అయిలయ్య యాదవ్, హన్మండ్ల లక్ష్మారెడ్డి, ముక్కిస రాజిరెడ్డి, గుబిరే మల్లేశం, వంగల నరేష్, ఎల. శేఖర్ బాబు, బిగుళ్ళ మోహన్, మామిండ్ల తిరుపతి, గుగ్గిళ్ళ శంకర్ బాబు, గుగ్గిళ్ళ రాజేష్, బెజ్జంకి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు

- **ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు.**
- **గడిచిన ఐదు నెలల్లో మద్యం సేవిస్తూ వాహనం నడుపుతూ పట్టుబడ్డ 3200 మంది**
- **జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్**

**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ )** : గడిచిన ఐదు నెలల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 3200 మంది వ్యక్తులకు పట్టుకోవడం జరిగిందని వీరికి కోర్టు ద్వారా జరిమానలు విధించడం జరిగిందని ఇందులో 7 గురు( 5 రోజులు ఇద్దరికి, 4 రోజులు నలుగురికి , 2 రోజులు ఒక్కరికీ ) వ్యక్తులకు జైలు శిక్షలు కోర్టు ద్వారా విధించడం జరిగిందని జగిత్యాల జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. ఒక వేల మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే సెక్షన్ 304II కేసు లు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా లో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని



తెలిపారు.వాహనదారులు, రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

# సహ చట్టాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలి

- **చిత్తూరు పార్లమెంటు సభ్యుని కలిసిన ఎఫ్ ఆర్టీఐ టీమ్**
- **ఎఫ్ ఆర్టీఐ సభ్యులను ప్రశంసించిన చిత్తూరు ఎంపీ ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**నేటి సాక్షి చిత్తూరు :** సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. గురువారం విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్లో జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఫోరమ్ ఫర్ ఆర్టీఐ టీమ్ చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎఫ్ ఆర్టీఐ సమాచార హక్కు చట్టం పై రూపొందించిన బేర్ ఆక్ట్ ను చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఆవిష్కరించారు. ఎఫ్ ఆర్టీఐ నీతి నిజాయితీగా ప్రజల కోసం స్వచ్ఛందంగా చేస్తున్న కార్యక్రమాలను ప్రత్తిపాటి చంద్రమోహన్ వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ.ఎఫ్ ఆర్టీఐ సభ్యుల సేవలను ప్రశంసించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవినీతిని అరికట్టేందుకు, పేద ప్రజల



సమస్యల పరిష్కారానికి ఆర్టీఐ దోహదపడుతుందని అన్నారు. ఎంతో మంది త్యాగాల ఫలితంగా సమాచార హక్కు చట్టం ఏర్పడిందని గుర్తు చేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ.., దీని అమలు దేశంలోని ఏపిలో ఐదో స్థానంలో ఉందని తెలిపారు. చిత్తూరు ఎంపీనీ కలిసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి పాటిబండ్ల శేఖర్ బాబు, బేతాళం నరసరాజు,మాజీ ఎంపీటీసీ వై. గోపి తదితరులు ఉన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
13 జూన్ 2025


# సహాయం చేయడంలో ముందుండాలి

**ఆపద మిత్ర వాలంటీర్ల శిక్షణ ముగింపు కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** సమాజంలో ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడంలో ఆపదమిత్ర వాలంటీర్లు ముందుండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ లోని అంబేద్కర్ భవన్ లో జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో 12 రోజుల పాటు నిర్వహించిన ఆపద మిత్ర వాలంటీర్ల శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ తమ చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో ఆపదమిత్ర వాలంటీర్లు ఏవైనా అనుకోని విపత్తులు, ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే అధికారులకు సమాచారం అందించాలన్నారు. వాలంటీర్లు ఎంతోమంది జీవితాలను మార్చగలరని నమ్మకం ఉందన్నారు. ప్రకృతి విపత్తులే కాదూ రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు బాధితులకు సహాయం చేయడంలోనూ వాలంటీర్లు ముందుండాలన్నారు. ఆపదమిత్ర వాలంటీర్లు సమాజానికి ఉత్తమ సేవలు అందిస్తారనే నమ్మకం ఉందన్నారు. ప్రకృతి విపత్తులు, ఆపద సమయాల్లో కాపాడటం, సహాయం చేయడం గురించి శిక్షణలో నేర్చుకున్న అంశాలను పదిమందికి నేర్పించాలన్నారు. ప్రజల్లో పాముకాటు, కుక్క కాటు గురించి కూడా చుట్టుపక్కల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత మండల పరిధిలో ఉన్న ఆపదమిత్ర వాలంటీర్ల వివరాలను స్థానిక అధికారులకు అందజేస్తామన్నారు. వాలంటీర్లు బాధ్యతతో సేవలందించాలన్నారు. ఆపదమిత్ర వాలంటీరుగా శిక్షణ పొందిన బాలికలు, మహిళలకు ఈత నేర్చుకోవడానికి స్విమ్మింగ్ పూల్ లో శిక్షణ ఇప్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆపదమిత్ర వాలంటీర్లకు ప్రమాద బీమా చేయిస్తామన్నారు. ఆపదమిత్ర వాలంటీర్లు సమాజానికి మంచి చేశారనే పేరును తెచ్చుకోవాలన్నారు. 12 రోజుల పాటు హనుమకొండ, పరకాల డివిజన్లలో విజయవంతంగా నిర్వహించినందుకు అగ్నిమాపక, నెహ్రూ యువ కేంద్ర, ఇతర అధికారులకు అభినందనలు తెలియజేశారు. జిల్లా అగ్నిమాపక అధికారి నాగరాజు మాట్లాడుతూ మడికొండలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో 126 మంది, పరకాలలో 131 మంది వాలంటీర్లకు 12 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వాలంటీర్లకు విపత్తుల సమయంలో ఎలా స్పందించాలి, మెడికల్ పరంగా ఏ విధంగా సేవలందించాలనే అంశాలపై శిక్షణ లో అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా 12 రోజుల పాటు వివిధ అంశాల్లో శిక్షణ పొందిన ఆపదమిత్ర వాలంటీర్లు శిక్షణ కార్యక్రమంలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, వాలంటీర్లు ఏ విధంగా సేవలు అందించాలనే విషయాలను తెలుసుకున్నట్లు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఆపదమిత్ర వాలంటీర్లకు సర్టిఫికెట్లు, ఐడి కార్డులను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, పరకాల మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం జిల్లా మేనేజర్ జయశ్రీ, సైకాలజిస్ట్ శ్రీనివాస్, శిక్షణ పొందిన ఆపదమిత్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదవాడి ఇంటి కల సాధ్యం

**రాసూరి మల్లికార్జున్**



**నేటి సాక్షి, బెజ్జంకి :** పేదవాడికి సొంత ఇంటి కల నిజమవ్వాలంటే అది ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యం అని టీపీసీసీ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ సభ్యుడు రాసూరి మల్లికార్జున్ అన్నారు. గురువారం బెజ్జంకి మండలంలోని వడ్లూర్ గ్రామంలో మామిడి పోచవ్వ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం మల్లికార్జున్ మాట్లాడుతూ గత పదేళ్లుగా బీఆర్ఎస్ పాలనలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నాయకత్వంలో గ్రామ అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. వడ్లూర్ గ్రామానికి 26 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయనీ, లబ్ధిదారులు వెంటనే నిర్మాణం ప్రారంభించాలని సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా ₹1 లక్ష రుణం, అలాగే ₹5 లక్షల సబ్సిడీ నిధులు దశలవారీగా అందించనుందని, ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుకను కూడా ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని వివరించారు. ఇందిరమ్మ పథకం కింద మంజూరు ప్రక్రియ కొనసాగుతుందని, మొదటి జాబితాలో ఇల్లు రాని అర్హులెవ్వరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పులి రమేష్, కుక్కల రాములు, బెజ్జంకి అనిల్, మంకాల ప్రవీణ్ కుమార్, కాసాని కనకయ్య, బెజ్జంకి ఎల్లయ్య తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదల కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం

**లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ**




**నేటి సాక్షి, బెజ్జంకి :** పేదల నివాస కలను నిజం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని నేడు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరోసారి పునఃప్రారంభించడం పేదల అభివృద్ధికి మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిలుక అనూష, ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు రెడ్డి రామకృష్ణ రెడ్డి, యూత్ అధ్యక్షుడు గంగాధర్ హరీష్, ముక్కిస శ్రీనివాస్ రెడ్డి, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, పాశం అనిల్, ముక్కిస నర్సింహారెడ్డి, బోనగిరి బాలయ్య, శంకర్, విష్ణు, పవన్ కుమార్, కొమ్ముల రవి, రామచంద్రం, లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ఈ నెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపినారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# విమానాశ్రయంలో రోడ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** మామునూరు విమానాశ్రయంలో రోడ్ల ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో కలసి మామునూరు విమానాశ్రయంలో రోడ్ల నిర్మాణం చేసే ప్రదేశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు పల్లి నుండి నేషనల్ హైవే వరకు, నక్కలపల్లి నుండి గాడిపల్లి - గాడిపల్లి బైపాస్ వరకు ఏర్పాటు చేయనున్న తదితర రోడ్ల స్థలాలను పరిశీలించి ప్రభుత్వానికి పంపడానికి త్వరితంగా ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రోడ్ల భవనాల శాఖ అధికారి రమేష్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఇరిగేషన్ డి ఈ మధుసూదన్, తహసిల్దార్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అట్ట హాసంగా రవీంద్ర స్కూల్ ప్రారంభోత్సవం



**నేటి సాక్షి, మెట్ పల్లి :** మెట్ పల్లి పట్టణంలో నూతనంగా నెలకొల్పబడిన రవీంద్ర స్కూల్ కు ముఖ్య అతిధిగా కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కల్వకుంట్ల సంజయ్ హాజరై ప్రారంభం చేశారు. రవీంద్ర స్కూల్ వాతావరణం పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు అనుగుణంగా ఆహ్లాదకరంగా ఉందని తెలిపారు. ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే మెట్ పల్లి మరియు పరిసర గ్రామలలోని తల్లిదండ్రుల అత్యధిక ఆధారణాభిమానాలు పొంది అధిక అడ్మిషన్లు సాదించినందుకు స్కూల్ ప్రిన్సిపాల్ సుద్దాల రాజేశ్వర్ గౌడ్ సంతోషం వ్యక్తం చేస్తూ స్కూల్ సోమవారం నుండి తరగతులు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర స్కూల్ మరియు కళాశాల చైర్మన్ సుద్దాల నారాయణ గౌడ్, కరస్పాండెంట్ శ్రీమతి సుద్దాల హారిక మేడం, కళాశాల ప్రిన్సిపాల్ ఉప్పులపు శ్రీనివాస్, స్కూల్ మరియు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన సరితమ్మ



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని పావనంపల్లి గ్రామానికి చెందిన తెలుగు పరుశరాముడు విద్యుత్ షాక్ తో మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ... మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు..అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు చరవాణిలో మాట్లాడి విద్యుత్ షాక్ మృతి చెందిన మృతుడి కుటుంబానికి ప్రభుత్వ బెనిఫిట్ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు...వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, డిటిడిసి నర్సింహులు, భాస్కర్ యాదవ్, డి.ఆర్. శ్రీధర్, టిఎన్ఆర్ జగదీష్, పాతపాలెం ఆనంద్ గౌడ్, అరగిద్ద బాలకృష్ణ నాయుడు, దడవాయి నర్సింహులు, చేపల చిన్న, ఓబులోని పల్లి పరుశ రాముడు, పావనంపల్లి రామాంజనేయులు తదితరులు ఉన్నారు

# నూతన మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన..



**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రులుగా నియమితులైన అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్ లను గురువారం హైదరాబాదు మినిస్టర్ క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపినట్లు రాష్ట్ర కోపరేటివ్ సొసైటీ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల సంక్షేమం కోసం కొత్త మంత్రుల త్యాగస్వభావం, అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
13
శుక్రవారం
13 జూన్ 2025

# ముగిసిన ఎన్‌సీసీ కేడెట్ శిక్షణ శిబిరం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరేందర్ రెడ్డి

**నేటి సాక్షి ,రామడుగు(పురాణం సంపత్) :** రామడుగు మండలం వెదిర గ్రామంలోని ఆల్ ఫోర్స్ పాఠశాలలో గత పది రోజుల నుండి నిర్వహిస్తున్నటువంటి ఎన్‌సీసీ కేడెట్ శిక్షణ శిబిరం గురువారం ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ ఊట్కూరి నరేందర్ రెడ్డి, కమాండర్ సునీల్ అబ్రహం,కల్నల్ ఏకే జయంత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు దేశ రక్షణ పట్ల సమగ్రంగా అవగాహన కల్పించడమే కాకుండా వాటిలోని విషయాలను ముఖ్యంగా దేశాన్ని పరిరక్షించే విధానాలను విశ్లేషణాత్మకంగా తెలియజేసినట్లయితే విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుందని అన్నారు.అలాగే జయంత్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో భద్రత అనేది చాలా కీలకమైన అంశం అని అన్నారు.అలాగే విద్యార్థులకు అన్ని రకాలుగా వసతులు కల్పించినటువంటి విద్యా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.ఇక్కడ



అడ్మిన్ ఆఫీసర్ కృష్ణ,సుబేదార్ మేజర్ సాగర్ సింగ్, పాఠశాల సిబ్బంది,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతులందరూ సుభిక్షంగా ఉండాలి



## ఏరువాక పౌర్ణమి పండుగ-హాజరైన ఎమ్మెల్యే

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గురువారం రాయచూరు పట్టణంలో ఏరువాక పండుగ పౌర్ణమి సందర్భంగా రాయచూరు పట్టణ మున్నూరుకాపు ఆధ్వర్యంలో నిర్వహించిన ముంగారు సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎద్దులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే గారు ప్రారంభించారు రాయచూరు మున్నూరు కాపు సంఘం నాయకులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారిని శాలువా కప్పి , జ్ఞాపకం ఇచ్చి ఘనంగా సన్మానించారు మున్నూరు కాపు సంఘం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఎమ్మెల్యే గారు ప్రారంభించి వడ్డించడం జరిగింది.

**గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ .....**

తెలంగాణ రాష్ట్రంలో, కర్ణాటక రాష్ట్రంలో రైతు ఆనందంగా, సంతోషంగా ఉంటేనే దేశం బాగుంటుందన్నారు. ఆధునిక కాలంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతు సంబురాలు చేసుకోవడం అభినందనీయమన్నారు. రైతులు చల్లగా ఉంటేనే రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని, తెలంగాణ రాష్ట్ర, కర్ణాటక రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించిందని వర్షాలు పుష్కలంగా పడి పంటలు సుభిక్షంగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను మున్నూరు కాపు సమాజ అభివృద్ధి కోసం నా వంతుగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తాననీ తెలియజేశారుఈ కార్యక్రమంలో రాయచూరు మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, జి వేణుగోపాల, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ కౌన్సిలర్ మురళి , రాయచూర్ కౌన్సిలర్ తిమ్మారెడ్డి నాయకులు ఉరుకుందు, చంద్రశేఖర్ , యుగంధర్ గౌడ్ , రాయచూర్ మున్నూరు కాపు సంఘం నాయకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను నెంబర్ వన్ స్థానంలో నిలపాలి
### ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు మార్గం చూపాలని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. 2025-26 విద్యాసంవత్సరం ప్రారంభం సందర్భంగా ప్రో."జయశంకర్ బడి బాట"కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు గురువారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మరియు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ మరియు యూనిఫాం అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ దామరచర్ల మండలం వాడపల్లి, దామరచర్లల్లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ మరియు యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి కృషి చేస్తూ, విద్య కి పెద్దపీట వేస్తుందని, అందులో భాగంగానే గతంలో లాగా నిర్లక్ష్యం చేయకుండా, మొట్టమొదటిసారి ప్రభుత్వ పాఠశాలల ప్రారంభ రోజేనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, మరియు యూనిఫామ్ అందజేసి మార్పునకు ముందడుగేశామని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం చేయడానికి ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం అని అన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా పనిచేస్తూ, ప్రభుత్వ విద్యాసంస్థలను నెంబర్ వన్ స్థానంలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సామెతలతో..."హితబోధ శతకం" పుస్తకావిష్కరణ



**నేటిసాక్షి, మిర్యాలగూడ:** సామెతలతో పద్యాలనేది ఎవరు చేపట్టని, కొత్త ప్రక్రియగా...తేలికైన పదాలతో 102 సామెతలతో చక్కటి పద్యాలను ఆటవెలదిలో రచయిత రాసినట్లు అష్టావధాని శ్రీ కాటేపల్లి లక్ష్మీనరసింహమూర్తి తెలిపారు. బుధవారం స్థానిక విద్యానగర్ కాలనీ వరసిద్ధి వినాయక దేవాలయంలో, భాషా ప్రవీణ వారణాసి ఆంజనేయులు రచించిన సామెతలతో హితబోధ శతకము పుస్తకావిష్కరణలో కవులు, కళాకారులు, తెలుగు భాష ప్రవీణుల, పండితుల హర్షద్వానాల మధ్యన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మృగశిర కార్తె పూర్ణిమలో ఏరువాక సాగుతున్నట్లుగా సామెతలతో హితబోధ శతకం, అజరామర కీర్తిని పొందినట్లు వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అతిథులు తడకమళ్ళ రామచంద్రరావు, తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపకులు పులి కృష్ణమూర్తి శర్మ, వారణాసి కోటేశ్వర శర్మ, శ్రీధర శర్మ, నందికొండ చంద్రయ్య, పుల్లభట్ల లక్ష్మీనారాయణ శర్మ, లక్ష్మీ నరసయ్య, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన

- **భావి తరాలు బాగుండాలంటే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలి**
- **వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** భావితరాలు బాగుండాలంటే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.గురువారం హనుమకొండ న్యూ శాయంపేట లోని పోచంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమాన్ని ఎంపీ డాక్టర్ కావ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, విద్యాశాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఎంపీ, కలెక్టర్ మొక్కలు నాటి నీళ్ళు పోశారు. పాఠశాల ఆవరణలోని మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు, ముందు తరాలు బాగుండాలంటే ప్రతి ఒక్కరికీ విద్య అనేది అందుబాటులో ఉండాలన్నారు. సాధారణమైన విద్య కాకుండా నాణ్యమైన విద్యా బోధనా అందుబాటులో ఉండాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు కనిపెట్టుకొని ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని, క్వాలిఫైడ్ టీచర్లు ఉంటారన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నిబద్ధత, జవాబు దారితనం ఉంటుందని పేర్కొన్నారు. కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థులు చదువులతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను కోరారు. ఉపాధ్యాయులు సన్నద్ధమై పాఠ్యాంశాలను బోధించాలన్నారు. పాఠశాలల్లోని విద్యార్థులనే కాదు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు ప్రేరణ పొందుతూ ఉండాలన్నారు. ఇదే విషయాన్ని ఇటీవల ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో తెలియజేసినట్లు వెల్లడించారు. తనకు విద్య, వైద్యం అనేవి రెండూ చాలా ఇష్టమైనవని పేర్కొన్నారు. విద్య వైద్య కార్యక్రమాలకు ఎప్పుడు పిలిచినా కూడా తప్పనిసరిగా వెళ్తానని చెప్పారు. ఇటీవల వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్నటువంటి నాలుగు జిల్లాల డీఈవోలతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలు రావడానికి, వచ్చిన పిల్లలని విద్యాపరంగా ఎలా అభివృద్ధి చేయాలి, అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవడం, పాఠశాలలో తాగునీరు సరఫరా, టాయిలెట్స్ నిర్వహణ, మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం ఇలా అనేక అంశాలపై డీఈవోలతో నిర్వహించిన సమావేశంలో చర్చించామన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీ పథకం కింద జిల్లా, రాష్ట్రంలో మరిన్ని ప్రభుత్వ పాఠశాలలను గుర్తించాలన్నారు. విద్యార్థులకు మెరుగైన, నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

ప్రైవేటు పాఠశాలల దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సాగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మిగతా రంగాల కంటే విద్యా బోధనలో ఎంతో ఆనందం ఉంటుందన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ఈ పాఠశాలను మోడల్ స్కూల్ లా తీర్చిదిద్దాలన్నారు. ఎంపీగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతు సహాయాన్ని అందజేస్తాం అని పేర్కొన్నారు. గతంలో తన ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, ఇతర సామగ్రిని అందించేదని చెప్పారు. గతంలో ఫౌండేషన్ చైర్పర్సన్ గా పాఠశాలకు రెండుసార్లు వచ్చానని, ఇది పాఠశాలకు ఇప్పుడు ఎంపీగా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజున పాఠశాలకు హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాల నిర్వహణతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ ను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని, ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన సాగుతున్నందున ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలన్నారు. ప్రతి తరగతి గదిలో ప్యానెళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 135 పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా కంప్యూటర్ బోధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణతో విద్యార్థులలో పురోగతి కనిపిస్తుందన్నారు. భవిష్యత్తులోనూ ప్రభుత్వ పాఠశాలల చుట్టుపక్కల ఉన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. విద్యార్థుల చదువుతో పాటు వారి ప్రవర్తన లోను మంచి మార్పులు తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం విజన్- మిషన్ తో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థుల భావి జీవితానికి ఉపయోగపడే విధంగా పాఠ్యాంశాల బోధన చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ ఇస్తున్నట్లు చెప్పారు. బడిలో భాగస్వామ్య మైనప్పుడే సమాజంలో అభివృద్ధి సాధ్య మవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు తల్లిదండ్రులు కూడా ప్రచారంలో భాగస్వామ్యం కావాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్పలయ్య మాట్లాడుతూ పాఠశాలలో 200 పైగా విద్యార్థుల నమోదు శాతానికి పెంచేందుకు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 30 మందికి పైగా విద్యార్థులు పాఠశాలలో చేరినట్లు పేర్కొన్నారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన సాగుతున్న విషయాన్ని తెలియజేస్తూ రూపొందించిన కరపత్రాలతో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ ఎంపీ, కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మనోజ్ కుమార్, కాజీపేట పురుషోత్తం, శ్రావణ్ కుమార్, ఉపేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాధ, తదితరులతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ ప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పైన అవినీతి కుట్రలు చేస్తున్న రేవంత్ సర్కార్

- **గోదావరి జలాలను ఆంధ్ర ప్రాంతానికి తరలించడానికి.**
- **మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నేటి సాక్షి,నర్సంపేట,జూన్ 12:** గోదావరి జిల్లాలను ఆంధ్ర ప్రాంతానికి తరలించడానికి కాళేశ్వరం పైన రేవంత్ సర్కార్ అవినీతి కుట్రలు చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు గురువారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో నిర్వహించిన అంతర్గత సమావేశంలో వారు మాట్లాడుతూ.రాష్ట్రంలో జరుగుతున్న జల దోపిడి పైన రాష్ట్ర ప్రజలు రైతంగం చైతన్యం కావాలని ఈ సందర్భంగా కోరారు. ఆంధ్ర ప్రదేశ్ లోని చంద్రబాబు ప్రభుత్వంతో కుమ్మక్కై ఆంధ్ర ప్రాజెక్టులకు సహకరిస్తున్న రేవంత్.తన గురువు చంద్రబాబు కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన బురదజల్లే ప్రయత్నం చేస్తున్న ముఖ్యమంత్రి రెండు సంవత్సరాల నుంచి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిగా వినియోగించకుండా రైతుల పొలాలను ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రాలో నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టు కోసం గోదావరి నీటిని లిఫ్ట్ చేయడం లేదు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో కలిసి తెలంగాణలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను ఎండబెట్టే ప్రయత్నం జరుగుతుంది .వరంగల్ జిల్లాను సస్యశ్యామలం చేసే దేవాదుల ప్రాజెక్టు సీతారామ ప్రాజెక్టు రామప్ప పాకాల రంగాయా చెరువు లాంటి ప్రధాన ప్రాజెక్టులను ఎండబెట్టే కుట్ర జరుగుతుంది . తెలంగాణలోని గోదావరి నది పైన నిర్మించిన ప్రాజెక్టులను ఎండబెట్టి ఆంధ్ర ప్రాంతంలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటిని తరలించే కుట్రకు తెరలేపిన గురు శిష్యులు. గోదావరి జలాల పైన తెలంగాణ నీటి వాటా కోల్పోయే ప్రమాదం ఉంది నిన్న తెలంగాణ జాతిపిత కెసిఆర్ ను గోష్ కమిషన్ ముందు పిలిపించి రాక్షసానందం పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు ప్రజాప్రతినిధులు ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయలేక ప్రజలకు దూరంగా తప్పించుకు తిరుగుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము ధైర్యం లేదు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉన్నందునే స్థానిక సంస్థల ఎన్నికలను ఆలస్యం చేస్తున్నారు .గ్రామాలలో పట్టణాలలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుంది ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీనే విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా వారు ధీమా మా వ్యక్తం చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
శుక్రవారం
13 జూన్ 2025


# ఆన్లైన్ జీరో పర్మిట్ ను వెంటనే అమలు చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఖనిజ అనుమతుల అమలుపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ప్రభుత్వ పనులకు సంబంధించి చిన్న తరహా ఖనిజాలైన కంకర, మట్టి కోసం ఆన్లైన్ జీరో పర్మిట్ విధానం ద్వారా అనుమతులు తీసుకునే విధంగా కాంట్రాక్టర్లకు అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఇసుక, కంకర, తదితర ఖనిజ వనరులకు సంబంధించి ఆన్లైన్ జీరో పర్మిట్ సిస్టం, టీజీఎండిసి ద్వారా ఇసుక అనుమతులు తీసుకునే విధానంపై మైనింగ్, టీజీఎండిసి, రెవెన్యూ, పోలీస్, రవాణా, తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుక, మట్టి, కంకర, చిన్న తరహా ఖనిజ వనరులు, అనుమతులు తదితర మైనింగ్ అంశాలకు సంబంధించిన వివరాలను జిల్లా మైనింగ్ శాఖ ఏడి రవిశంకర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఆన్లైన్ జీరో పర్మిట్ ను అధికారులు అమలు చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ శాఖల అధికారులు ప్రభుత్వ పనులను చేపట్టిన కాంట్రాక్టర్లు ఆన్లైన్ జీరో పర్మిట్ కు దరఖాస్తు చేసినట్లయితే వెంటనే ఆమోదించాలన్నారు. తద్వారా జీరో ఆన్లైన్ పర్మిట్ విధానం ఏర్పరచి ఎక్కడ కూడా అక్రమ ఖనిజ రవాణా జరగకుండా చర్యలు తీసుకున్నట్లవుతుందన్నారు. ఇంజనీరింగ్ శాఖలకు ఎంత మేరకు ఇసుక అవసరం అవుతుందో విధిగా టీజీఎండిసికి సమర్పించాలన్నారు. 1,2 ఆర్డర్ల వాగులలో ఇసుక అక్రమ రవాణా, ఇసుక వెలికితీతకు సంబంధించి జిల్లాలో పరిపాలన పరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక అవసరం ఎంతో ఉందని, సాండ్ బజార్ ద్వారా ఆన్లైన్లో తీసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ధర్మసాగర్, హసన్ పర్తి, ఆత్మకూర్ మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉపయోగపడే విధంగా సాండ్ బజార్ కోసం 5 ఎకరాల చొప్పున గుర్తించాలని తహసీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం నుండి ఇందిరమ్మ ఇండ్లకు కావలసిన ఇసుకను తీసుకునేందుకు లబ్ధిదారులకు కూపన్లను అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల నిమిత్తం లబ్ధిదారులకు ఒక రేటు ప్రకారమే ఇండ్ల నిర్మాణ పనులు చేసే విధంగా మండల స్థాయిలో ప్రైస్ కమిటీ ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ కూడా ఇష్టారీతిన ఇసుకను, చిన్న తరహా ఖనిజాలు తీయకుండా అధికారులు కాంట్రాక్టర్లకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇసుక విధానం, అనుమతులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఏసీపీలు, వివిధ ఇంజనీరింగ్ విభాగాల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు త్వరితంగా పరిహారం చెల్లించండి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణంలో భూములు అప్పజెప్పిన భూ నిర్వాసితులకు పెండింగ్ లో ఉన్న పరిహారం త్వరిత గతిన చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి తో కలిసి కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో రాజీవ్ మెగా టౌన్షిప్ లే అవుట్ అనుమతుల పురోగతి తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటు లో గొర్రెకుంట, ఏనుమాముల, ఖిలా వరంగల్, ఉర్సు మండలాల్లోని గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులకు పెండింగ్లో ఉన్న భూ సేకరణ పరిహారాన్ని త్వరితంగా చెల్లించాలని అధికారులను ఆదేశించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వం భూపట్టాలు అందజేసిన 863 మందికి బ్రాజీవ్ మెగా టౌన్షిప్ ఏర్పాటు నిమిత్తం వెంటనే లేఅవుట్ అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కే యం టి పి జోనల్ మేనేజర్ స్వామి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, కుడా పిఓ అజిత్ రెడ్డి, తాసిల్దార్లు నాగేశ్వరరావు రాజ్ కుమార్, మొహమ్మద్ ఇక్బాల్, రియాజుద్దీన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** జిల్లా లోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో మధ్యాహ్న భోజన పథకం అమలుపై విద్యాశాఖ, డిఆర్డివో, వైద్య ఆరోగ్య, ఫుడ్ సేఫ్టీ తదితర శాఖల అధికారులతో స్టీరింగ్, మానిటరింగ్ కమిటీ జిల్లాస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలుకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లాలోని 470 పాఠశాలల్లో సుమారు 24, 360 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం పథకాన్ని స్వీకరిస్తున్నారని తెలిపారు. జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పథకం అమలు తీరును గురించి అధికారులతో కలెక్టర్ ప్రావీణ్య సమీక్షించారు. జిల్లాలో 324 పాఠశాలలకు వంట గది అందుబాటులో ఉన్నాయని, ఇంకా 146 పాఠశాలలకు వంట గదిల నిర్మాణం జరగాల్సి ఉందన్నారు. వంట గదుల నిర్మాణంపై ప్రతి పాదనలను త్వరగా పంపించాలని డిఆర్డివో మేన శ్రీనును కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో కావలసిన వంట సామగ్రిని 50 లక్షల రూపాయలకు వెచ్చించినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని 97.37% విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయడంతో పాటు వారికి కావలసిన నులిపురుగుల నివారణ మాత్రలు, ఐరన్ (ఐ ఎఫ్ ఏ) మాత్రలను ఇవ్వడం జరిగిందన్నారు. మధ్యాహ్న భోజనం వంట కార్మికులకు కనీసం మూడు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలను నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్యను ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ను ఏర్పాటు చేయాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం వండేందుకు గ్యాస్ కనెక్షన్లను ఇచ్చి సిలిండర్లను సరఫరా చేయాలని పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని పాఠశాలల్లో కనీసం మూడు నెలలకోసారి ఆహార పదార్థాల నాణ్యత పరీక్షలను నిర్వహించాలని ఫుడ్ ఇన్స్పెక్టర్ను ఆదేశించారు. మండల స్థాయిలో మధ్యాహ్న భోజనం పథకం పర్యవేక్షణకు స్టీరింగ్, మానిటరింగ్ కమిటీలను అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనులకు భూపట్టాలు అందించండి

## "భూభారతి" రెవిన్యూ సదస్సులో అధికారులకు వినతిపత్రం అందజేత



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామ పంచాయతీలో గురువారం భూభారతి రెవెన్యూ సదస్సును సంబంధింత అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా ఎర్రనాయక్, గ్రామ గిరిజన రైతులతో కలిసి రైతులకు భూపట్టాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తండాలలో గత 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుని కబ్జాలో ఉండగా, గతంలో కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో గిరిజనులకు కొందరికి అసైన్డ్ పట్టాలు అలందించారని, ఇప్పుడు చాలామంది ప్రభుత్వ భూములు కబ్జాలో ఉండి, సేద్యం చేసుకుంటున్న గిరిజన రైతులకు కానీ పట్టాలు లేవని, కొందరికి పట్టాలున్న, భూములు రికార్డులో ఉన్న సక్రమంగా లేవని, వెంటనే కబ్జాలో ఉండి సేద్యం చేసుకునే గిరిజన రైతులకు భూములకు పాసుపుస్తకాలు అందించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ధీరావత లక్ష్మణ్ నాయక్, కిషన్ నాయక్, రాము నాయక్, చీనా నాయక్, పచ్చ్య నాయాక్, హనుమంతు నాయక్, బి.మేషియా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎములాడ రాజన్న భక్తులకు, పేదలకు అన్నదానం



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ: ( కోక్కుల వంశీ ) :** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1511 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో గురువారం రోజున రాజన్న ఆలయ పార్కింగ్ స్థలంలో పేదలకు, అన్నార్తులకు మరియు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు. గురువారం అన్నదాతలుగా అన్నారం, మానకొండూర్ వాస్తవ్యులు మెట్టు భూమయ్య, కీర్తన, మధుకర్ గార్లు మరియు కావ్య చైతన్య దంపతులు, పుట్టిన రోజు సందర్భంగా లండన్ వాస్తవ్యులు బిరుదరాజు నవీన్ కుమార్ మాలతి దంపతులు, మనుమరాలి పుట్టినరోజు సందర్భంగా అరిసెల రవీందర్ విజయలక్ష్మి దంపతులు జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నాగుల చంద్రశేఖర్, గుమ్మడి కుమార్, సగ్గు రాహుల్, పిట్టల రాజ్ కుమార్, మెట్టు భూమయ్య, కీర్తన, మధుకర్ మరియు కావ్య చైతన్య దంపతులు పాల్గొన్నారు.

# వైభవంగా పోచమ్మ బోనాలు



**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** రుద్రంగి మండల కేంద్రంలో శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు కుల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఒక్క పొద్దులతో బోనాలను అందంగా అలంకరించి పోచమ్మ ఆలయానికితరలి వెళ్లారు. డప్పు చప్పుళ్లు, బైండ్లోళ్ల ఆటలతో పోచమ్మ అమ్మవారికి బోనాల తీసుకెళ్లి నైవేధ్యం సమర్పించారు. అనంతరం మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా కుల సంఘం సభ్యులు మాట్లాడుతూ... వర్షాలు బాగా కురిసి, పడి పంటలు, ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని, బోనాల నైవేద్యాన్ని సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కుల సంఘం పెద్దమనుషులు, సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

## రైతు సంక్షేమానికి అండగా కాంగ్రెస్ : ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతులకు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో బుధవారం ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పొలంలో దుక్కి దున్ని, ఏరువాక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఏటా జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమిని ఏరువాక పౌర్ణమిగా జరుపుకోవడం సంప్రదాయంగా వస్తుందని గుర్తుచేశారు. కర్షకుల పండగ ఏరువాక పౌర్ణమి అని, ప్రకృతిని, భూమిని గౌరవించడం దీని ముఖ్యఉద్దేశ్యమని అన్నారు. వర్ష రుతువు ఆరంభంలో తొలకరి చినుకు కోసం రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించడానికి ముందు భూమి పూజ చేస్తారని, నాగలి, ఎద్దులు, ఇతర సేద్యానికి సంబంధించిన పనిముట్లను పూజిస్తారని తెలిపారు. వ్యవసాయం, ప్రకృతి మధ్య సంబంధాన్ని గుర్తుచేస్తుందని అన్నారు. రైతులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్, సాగునీరు, పెట్టుబడి సాయం, మద్దతు ధర ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లా త్వరగా కోలుకోవాలని మల్లన్న సన్నిధిలో అభిమానుల ప్రత్యేక పూజలు

**నేటిసాక్షి చేర్యాల :** ఎర్రవల్లిలోని KCR గారి వ్యవసాయ క్షేత్రంలో గాయపడి సోమాజిగూడ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ ఆరోగ్య ప్రదాత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు త్వరగా కోలుకోవాలని కొమురవెల్లి మల్లికార్జున స్వామి సన్నిధిలో అభిమానులు ప్రత్యేక పూజలు చేశారు మల్లన్న ఆశీర్వాదంతో మరియు జనగామ ప్రజల ఆశీర్వాదంతో కోలుకొని ప్రజాజీవనంలోకి వచ్చి మరెందరికో తోడ్పాటు అందిస్తూ ధైర్యాన్ని కలిపిస్తూ ముందుకు సాగాలని అభిమానులు కాంక్షించారు ఈ కార్యక్రమంలో అభిమానులు బొంగరం జితేందర్ రెడ్డి, రాళ్లబండి చందు, తాళ్లపల్లి రాజు, అంకని సురేందర్, మలిపెద్ది బాలింగం ఉన్నారు.